epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 19 | సంచిక: 91 | ఎడిటర్ : విక్రం కుమార్ | గురువారం 22 జనవరి 2026 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 14 | వెల:రూ.10 |

## మేడారంలో సందడి

- భారీగా తరలివస్తున్న భక్త జనం
- ఘనంగా మండమెలిగె పండగ నిర్వహణ
- గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు

2



## మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధం



రానున్న మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని కేటీఆర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే జిల్లాల రద్దుకు అంగీకరించడమేనని ఆయన హెచ్చరించారు.

- కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తివేయడం ఖాయం
- స్థానిక సమస్యలే ఎజెండాగా ఎన్నికలకు వెళ్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

3



## మావోయిస్టు అడ్డాలో పోలీసుల పాగా

### కర్రెగుట్టలో వెలిసిన సీఆర్‌పీఎఫ్ క్యాంప్

ములుగు జిల్లా వెంకటాపురం మండలం పామునూరు గ్రామ పరిధిలోని కర్రెగుట్టలపై నూతనంగా ఎఫ్‌ఓబి బేస్ క్యాంప్‌ను అధికారులు ప్రారంభించారు.

3

## వైద్యవిద్యకు పెద్దపీట

- అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యం
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

3





## రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి సంస్థ

- బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం
- అన్ని రకాలుగా సింగరేణి విధ్వంసం
- ప్రభుత్వం కోరితే సీబీఐ విచారణకు సిద్ధం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ, జనవరి 21:** సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ విధ్వంసం చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. నైనీ కోలి విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. ఢిల్లీలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఎలా పని చేసిందో కాంగ్రెస్ అలానే పనిచేస్తుందన్నారు. దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

మిగతా 2 లో

# దావోస్ సదస్సుకు ఫాలోఅప్

వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో సీఎం రేవంత్ ప్రతిపాదన

వివిధ సంస్థలతో చర్చలు.. ఎంవోయూలు

- వేయికోట్ల పెట్టుబడులకు సర్గడ్ సంస్థతో ఎంవోయు
- హైదరాబాద్‌లో రీసెర్చ్ సంస్థ ఏర్పాటుకు బ్లైజ్ అంగీకారం
- రష్మీ గ్రూప్ 12500 కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

> వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సును ఏటా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలని కోరారు. సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. ఇదిలావుంటే వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయిన సిఎం రేవంత్ పలు రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు.





**హైదరాబాద్, జనవరి 21:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సు సందర్భంగా అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డితో ఆ సంస్థ సీఈఓ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో రూ. 1,000 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని వరంగల్ లేదా ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

మిగతా 2 లో



## మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి పోటీ చేయదు

- ఎవరు కోరినా మద్దతు ఇస్తాం..
- అవసరమైతే ప్రచారం చేస్తాం
- ఫోన్ ట్యాపింగ్ విచారణ అంతా ఒక డ్రామా
- అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- హరీష్ రావు, కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు

3



## కుక్కల గురించి కాదు.. భర్తలను చంపుతున్న వారి సంగతేంటి

- రేణు దేశాయ్‌కు వీహెచ్ చురకలు

3

రేణు దేశాయ్‌పై వీహెచ్ తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. భర్తలను చంపుతున్నవారి సంగతేంటిది అని ప్రశ్నించారు.

## మున్సిపల్ ఎన్నికల వేళ

- 47 మంది కమిషనర్ల బదిలీ
- తక్షణం విధుల్లో చేరాలని ఆదేశం




2



02

## టాటా ఛైర్మన్‌తో సీఎం భేటీ

- స్టేడియాల అభివృద్ధికి సహకరించాలని వినతి
- తెలంగాణలో ఏబీ ఇన్‌బెవ్ యూనిట్ విస్తరణకు సిద్ధం
- కొత్త మ్యానుఫాక్చరింగ్ యూనిట్ల ఏర్పాటుపై చర్చ

దావోస్ పర్యటన సందర్భంగా టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో సీఎం భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి సహకరించాలని ఆయన్ను సీఎం కోరారు.



# 26-26 ఉగ్రకుట్రకు ప్లాన్

- రిపబ్లిక్ డే రోజున భారత్‌లో దాడులకు స్కెచ్
- పంజాబ్ గ్యాంగ్‌స్టర్లు, పాక్ ఉగ్రసంస్థల కుట్ర..
- నిఘా వర్గాల హెచ్చరికలు

రిపబ్లిక్ డే రోజున భారత్‌లో దాడులకు పాకిస్తాన్ కుట్రలు చేస్తోంది. పాక్ ఉగ్ర సంస్థలు, పంజాబ్ గ్యాంగ్‌స్టర్లు కలిసి దేశంలో విధ్వంసం సృష్టించేందుకు కుట్రలు చేస్తున్నాయని నిఘా వర్గాలు హెచ్చరించాయి. భారత్‌లోని దేవాలయాలు, కీలక ప్రాంతాలే లక్ష్యంగా ఈ దాడులకు సిద్ధమైనట్లు తెలిపాయి. దీంతో దేశవ్యాప్తంగా హై అలర్ట్ ప్రకటించిన భద్రతా బలగాలు.. ఉగ్ర కుట్రలను భగ్నం చేసేందుకు ప్రయత్నాలు చేపట్టాయి.

4వ పేజీలో




# మున్సిపల్ ఎన్నికల వేళ

**47 మంది కమిషనర్ల బదిలీ • తక్షణం విధుల్లో చేరాలని ఆదేశం**

**హైదరాబాద్, జనవరి 21:** మున్సిపల్ ఎన్నికలకు ముందు పలువురు కమిషనర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం బదిలీలు చేపట్టింది. ఏకంగా 47 మంది మున్సిపల్ కమిషనర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే విధుల్లో చేరాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చింది. ప్రభుత్వ ఆదేశాలను పాటించకపోతే క్రమశిక్షణా చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎలక్షన్ కమిషన్ నిబంధనల మేరకు సొంత జిల్లాల్లో ఉన్నవారిని, అలాగే ఒకే చోట మూడేళ్లు దాటిన వారిని మార్చేసినట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. బదిలీ అయిన వివరాలు ఇలా ఉన్నాయి. సి.వి.ఎన్. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్–ఎఎఎ), ఆదిలాబాద్ మున్సిపాలిటీ, ఉమా మహేశ్వర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్–ఎఎ), ప్రస్తుతం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో సెక్రటరీగా పని చేస్తున్నారు., కె. సమ్మయ్య, సెక్షన్ ఆఫీసర్, సచివాలయం హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ అయ్యారు. కీర్తి నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్–ఎఎఎ), చొప్పదండి మున్సిపాలిటీకి, టి. మనోహర్, మేనేజర్, రాయికల్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.

**ఎ. శ్రీనివాసరావు, ఎంపీడీఓ, ఎదులాపురం మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా విధులు.**

**ఎం. రామదుర్గ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), హాలియా మున్సిపాలిటీ.**

**నజీబ్, మేనేజర్, భూత్పూర్ మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).**

**నాగరాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), అమర్చింత మున్సిపాలిటీ.**

**కె. సంపత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్.**

**టి. రమేష్, మేనేజర్, బెల్లంపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్**

**జె. సంపత్, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), ములుగు మున్సిపాలిటీ.**

**ఎం. రామచంద్రరావు, ఎంపీఓ, కల్లూరు మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్‌గా (ఓడీ ప్రాతిపదికన).**

**ఎం. మునావర్ అలీ, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎఎ), తిరుమలగిరి మున్సిపాలిటీ.**

**జి. రాజు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), క్యాతనపల్లి మున్సిపాలిటీ.**

**పి. చంద్రశేఖర్ రావు, మున్సిపల్ కమిషనర్ (గ్రేడ్-ఎఎ), కొల్లాపూర్ మున్సిపాలిటీకి బదిలీ అయ్యారు.**

**ఈ ఉత్తర్వులు తక్షనమే అమల్లోకి వచ్చాయి.**

# మేడారంలో జాతర సందడి

**భారీగా తరలివస్తున్న భక్త జనం**

**ఘనంగా మండమెలిగె పండగ నిర్వహణ**

**గద్దెల వద్ద పూజలురు ప్రత్యేక పూజలు**



**ములుగు, జనవరి 21:** మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల మండ మెలిగే పండుగను పూజారులు – అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారంఉదయాన్నే మేడారం సమ్మక్క దేవత పూజరులు సిద్దబోయిన, కొక్కెర, మ్లలెల, వంశీయులు, నె రాలమ్మ పూజారులు కాక వంశీయులు వారి వారి ఇళ్లను శుభ్రం చేసుకున్నారు. అనంతరం పిల్లాపాపలతో సహా పవిత్ర స్నానాలు చేశారు. సమ్మక్క పూజారులు మేడారం గుడికి సారల మ్మపూజారులు కన్నెపెల్లి గుడికి వెళ్లి గుడులను పవిత్ర గోదావరి జలంతో శుద్ధి చేశారు. అనంతరం సమ్మక్క పూజారి ఆయన సిద్ధబో యిన నితిన్, సారలమ్మ పూజారి అయిన కాక సారయ్య ఇండ్ల వద్ద డోలు వాయిద్యాల నడుమ మామిడాకు తోరణాలను కట్టారు. అక్కడినుం డి పూజారులు ఆడపడుచులు (ఆడబిడ్డలు) పూజా సామగ్రితో మంగళ హారతులతో ఆయా గుడులకు చేరుకున్నారు. ఆడబిడ్డలు అడవి నుంచి తెచ్చిన పుట్ట మన్నుతో గుడులను అలికి ముగ్గులు వేశారు. అనంతరం పూజారులు డోలు వాయిద్యాల నడుమ బొడ్రాయి, ముత్యా లమ్మ, భూలక్ష్మి, మహాలక్ష్మి లకు నూతన వస్త్రా లు పెట్టి పసుపు కుంకుమ పెట్టి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. అక్కడ నుంచి నేరుగా ఆలయం ముందు బురికా స్తంభాలతో తోరణా నికి చీడపీడలు రాకుండా కోడిపిల్ల, సొరకాయ, మిరపకాయ, మామిడి, వేప మండలు కట్టి తోరణం కట్టారు. అనంతరం గ్రామ పొలిమే రలల్లో బూరిక చెట్లతో తోరణాలు కట్టారు. సాయంత్రం డోలు వాయిద్యాల నడుమ గద్దెల వద్దకు చేరుకొని రహస్య పూజలు చేశారు. దీంతో మహాజాతరకు అంతా సిద్ధమ ని పూజారులు తెలిపారు. ఇదిలావుంటే గత వారం రోజులుగా భక్తుల పెద్ద ఎత్తున పోటెత్తారు. భారీగా తరలి వస్తున్నారు. దీంతో పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.



# దావోస్ సదస్సుకు ఫాలోఅప్‌గా హైదరాబాద్ సదస్సు

మొదటి పేజీ తరువాయి

దీంతో రాష్ట్రం.. విమానయాన, ఏరోస్పేస్ రంగాల్లో మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంది. అలాగే.. కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న బ్లైజ్ కంపెనీతో మరో ఎంవోయూ కుదిరింది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డితో సీఈఓ దినాకర్ మునగాలా సమావేశమయ్యారు. హెల్త్‌కేర్, మాన్యుఫ్యాక్చరింగ్, ఎఐ ఎనర్జీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. తక్కువ విద్యుత్ వినియోగంతో ఎఐహార్డ్‌వేర్, ఫుల్–స్టాక్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో బ్లైజ్ సంస్థ అగ్రగామి. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ విస్తరణకు బ్లైజ్ నిర్ణయం తీసుకుంది. ఈ ఒప్పందంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఎఐ రంగాలకు ఊపిరి లభించనుంది. తెలంగాణను ఎఐ డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఎఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంకానుందని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. అంతేకాకుండా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని



'తెలంగాణ రైజింగ్' బృందం రష్మి గ్రూప్‌తో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన భారీ ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణలో రష్మి గ్రూప్ ఆధునిక స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దీనికి సుమారు 12,500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్ష ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. డక్టైల్ ఐరన్ పైపుల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్... ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా దేశాల్లో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు, బొగ్గు లింకేజీలు అందిస్తామని హామీ ఇచ్చింది. గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలపై కూడా భాగస్వామ్య చర్చలు జరిగాయి. కాగా.. సీఎం రేవంత్.. జనవరి 20 నుంచి 23 వరకు దావోస్‌లోని డబ్ల్యూఈఎఫ్ 2026 సదస్సులో పాల్గొననున్నారు. పర్యటనలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ప్రపంచ నాయకులు, సీఈఓల ముందు ప్రదర్శించడమే ప్రధాన లక్ష్యంగా రేవంత్ దావోస్ పర్యటన కొనసాగుతోంది.

# టాటా ఛైర్మన్‌తో సీఎం రేవంత్ భేటీ

**స్టేడియాల అభివృద్ధికి సహకరించాలని వినతి**

**ఏబీ ఇన్‌బెవ్ యూనిట్ విస్తరణకు సిద్ధం**

**దావోస్, జనవరి 21:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన కొనసాగుతోంది. బుధవారం ఆయన టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి సహకరించాలని ఆయన్ను సీఎం కోరారు. విజన్–2047 లక్ష్యాలు, పెట్టుబడులకు ఉన్న అనుకూల విధానాలను వివరించారు. హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. మూసీ నది పునరుజ్జీవంలో భాగస్వామ్యానికి, రాష్ట్రంలో హోటళ్లు, రిసార్ట్స్ ఏర్పాటుపై చంద్రశేఖరన్ ఆసక్తి చూపారు. రాష్ట్రంలో కొత్త మ్యానుఫాక్చరింగ్ యూనిట్ల ఏర్పాటుపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఇదిలావుంటే ప్రపంచంలో అతిపెద్ద బీరు తయారీ సంస్థగా పేరుగాంచిన ఏబీ ఇన్‌బెవ్ , తెలంగాణలో ఇప్పటికే ఉన్న తన తయారీ యూనిట్‌ను విస్తరించేందుకు భారీగా



పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 50కుపైగా దేశాల్లో సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదికసదస్సులో భాగంగా దావోస్‌లో.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఏబీ ఇన్‌బెవ్ చీఫ్ లీగల్ అండ్ కార్పొరేట్ అ÷ర్స్ ఆఫీసర్ జాన్ బ్లడ్తో సమావేశమయ్యారు. తెలంగాణలో ప్రస్తుతం రెండు తయారీ యూనిట్లు నిర్వహిస్తున్న ఏబీ ఇన్‌బెవ్, సుమారు 600 మందికి ఉపాధి కల్పిస్తోంది. రాష్ట్రానికి కొత్త పెట్టుబడి లభించినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ఆదాయ వృద్ధి, సామర్థ్య నిర్మాణమే కీలకమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. విధాన స్థిరత్వం, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, వ్యాపార సౌలభ్యంతో తెలంగాణలో పెట్టుబడిదారుల్లో దీర్ఘకాలికంగా విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో సర్క్యులర్ వాటర్ వినియోగం, మహిళా సాధికారత, విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించిన సీఎస్ఆర్ వ్యయాలు వంటి అంశాల్లో తెలంగాణతో కలిసి పనిచేసే అవకాశాలపై కూడా చర్చించారు.

# హైదరాబాద్‌లో తొలి స్విస్ మాల్

**దావోస్ వేదికగా రేవంత్ రెడ్డితో అవగాహన**

**దావోస్, జనవరి 21:** ప్రపంచ ఆర్థిక వేదిక దావోస్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, స్విట్జర్లాండ్‌లోని వాడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి క్రిస్టెల్ లూసియర్ బ్రోడార్‌తో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో భారత్–స్విట్జర్లాండ్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య సహకార పెంపుపై చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైజింగ్–2047 విజన్‌ను స్విస్ ప్రతినిధులకు వివరించారు. హైదరాబాద్‌లో ప్రపంచంలోనే తొలిసారి 'స్విస్ మాల్' ఏర్పాటు చేయాలనే ఆలోచనను ముఖ్యమంత్రి ప్రతిపాదించగా, స్విస్ బృందం వెంటనే సానుకూలంగా



స్పందించింది. ఇద్దరు ముఖ్యమంత్రులు ఫుట్‌బాల్ ఆటగాళ్లే కావడంతో, క్రీడల రంగంలో భాగస్వామ్యంపై కూడా విస్తృతంగా చర్చించారు. క్రీడా శిక్షణ, మౌలిక వసతుల అభివృద్ధిలో కలిసి పనిచేయవచ్చని అభిప్రాయ పడ్డారు. సంస్కృతి, విద్య, నైపుణ్యాభివృద్ధి, శిక్షణ రంగాల్లో.. ముఖ్యంగా హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, క్రీడల విభాగాల్లో.. పరస్పర సహకారానికి అవకాశాలపై లీడర్లు అభిప్రాయాలు పంచుకున్నారు. రిటైల్ , లైఫ్ సైన్సెస్‌లో రంగాల్లో అవకాశాలపై చర్చించారు. మహిళా సాధికారతకు సంబంధించి స్వయం సహాయక సంఘాల కార్యక్రమాలపై స్విస్ బృందం ఆసక్తి కనబరిచింది. సహకార అంశాలు పరిశీలించేందుకు త్వరలోనే స్విట్జర్లాండ్ బృందం హైదరాబాద్‌కు వస్తుందని వాడ్ రాష్ట్ర పరిశ్రమలు, ఆర్థిక శాఖ మంత్రి ఇసబెల్ మోరెట్ తెలిపారు.

# హైదరాబాద్‌లో తొలి బ్యూటీ టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్

**సిఎం రేవంత్‌తో లోరియల్ సంస్థసిఇవో భేటీ**

**దావోస్, జనవరి 21:** ప్రపంచంలోనే తొలి బ్యూటీ టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ను హైదరాబాద్లో ఏర్పాటు చేస్తున్నట్లు లోరియల్ సంస్థ ప్రకటించింది. ఈ అత్యాధునిక కేంద్రాన్ని ఈ ఏడాది నవంబర్లో ప్రారంభించనుంది. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లోరియల్ సీఈవో నికోలస్ హియోరోనిమస్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో లో హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులతో బ్యూటీ?టెక్ జీసీసీ ఏర్పాటు చేసే నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ జీసీసీ ఏర్పాటుతో లోరియల్‌కు గ్లోబల్ ఇన్నోవేషన్, టెక్నాలజీ, డేటా, సప్లై చైన్ కార్యకలాపాలకు హైదరాబాద్ కీలక కేంద్రంగా నిలవనుంది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, అనలిటిక్స్ రంగాల్లో రూపొందించే సాంకేతిక పరిష్కారాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న లోరియల్ యూనిట్లకు అందిస్తామని హియెరోనిమస్ తెలిపారు. దీంతో గ్లోబల్ ఎంటర్‌ప్రైజ్ కార్యకలాపాలకు హైదరాబాద్ ప్రాముఖ్యత మరింత పెరుగనుంది. నవంబర్‌లో జీసీసీ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లను లోరియల్ ఆహ్వానించింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. లోరియల్ జీసీసీని హైదరాబాద్‌కు తీసుకురావాలన్న ఆలోచనపై ముఖ్యమంత్రి ప్రత్యేక ఆసక్తి చూపారని, ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. హైదరాబాద్ పెట్టుబడులకు అనువైన ప్రదేశమని చెప్పారు. మెడ్‌టెక్, హెల్త్‌టెక్ మాత్రమే కాకుండా బ్యూటీ?టెక్ వంటి కొత్త విభాగాల్లోనూ తెలంగాణ ముందుంటోందని మంత్రి అన్నారు. ఇప్పటికే మారియెట్, వ్యాన్ గార్డ్, నెట్ ఫ్లిక్స్, మెక్ డోనాల్డ్స్, హినెకెన్ , జాగర్ , కోస్ట్కో వంటి గ్లోబల్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీలను ఏర్పాటు చేశాయన్నారు. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ (÷ంఎఊ) గురించి ప్రతినిధి బృందం ఈ సందర్భంగా వివరించింది. జీసీసీతో పాటు మాన్యుఫాక్షరింగ్ యూనిట్ ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అవకాశాలను పరిశీలించాలని లోరియల్ను ఆహ్వానించారు. రాష్ట్రంలో ఉన్న మౌలిక వసతులు, పరిశ్రమల ఎకోసిస్టమ్‌ను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో తయారీ రంగంలోనూ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు హియెరోనిమస్ సానుకూలంగా స్పందించారు.

**దావోస్ వేదికపై చిరు ప్రత్యక్షం**

స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో మెగాస్టార్ చిరంజీవి తళుక్కుమన్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డితో కలిసి ప్రముఖ సినీనటుడు చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి తన కుటుంబంతో కలిసి విహారయాత్ర కోసం స్విట్జర్లాండ్‌కు వెళ్లారు. ఈ సమయంలోనే దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చిరంజీవిని అక్కడికి ఆహ్వానించారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న ముఖ్యమంత్రి.. సదస్సుకు రావాలని ఆహ్వానించడంతో ఆయన కూడా హాజరయ్యారు. సదస్సు వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్ ను చిరంజీవి చూశారు.

# రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల పక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిందన్నారు. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారని కిషన్



రెడ్డి ప్రశ్నించారు. సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలని, సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఒడిశాలో బీజేపీ వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై చర్చించాను. నైనీ బొగ్గు గనులకు చివరి పర్మిషన్ వచ్చాక పనులు ఎందుకు ఆలస్యం చేశారు? బీఆర్ఎస్ హయాంలోనూ అనేక అక్రమాలు జరిగాయి. ఆరోజు కొందరు వ్యక్తులకు లాభంగా చేకూరేలా వ్యవహరించారు. సింగరేణి అక్రమాలపై సీబీఐ దర్యాప్తు జరగాలి. రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది. సింగరేణి మైనింగ్కు ముందుకు వస్తే, చెయ్యలేమని ప్రైవేట్‌కు కట్టబెట్టారు. సంస్థని బెదిరించి లేఖ రాయించారు. ఈ వివాదంలోకి నన్ను కూడా లాగుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసింది.. సింగరేణి భవిష్యత్తు ప్రమాదకరంగా మార్చారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అన్నారు. కలో ఇండియాలో విలీనంపై మాట్లాడుతూ పరిశీలిస్తున్నామని అన్నారు. మెట్రో రెండో దశ తదితర అంవాలపైనా ఆయన తన అభిప్రాయాలు వెల్లడించారు. అందుకే సిఎంకు లేఖరాశానని అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి పోటీ చేయదు

- ఎవరు కోరినా మద్దతు ఇస్తాం..
- అవసరమైతే ప్రచారం చేస్తాం
- ఫోన్ ట్యాపింగ్ విచారణ అంతా ఒక డ్రామా
- అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- హరీష్ రావు, కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు



హైదరాబాద్, జనవరి 21: తెలంగాణ జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారలేదని, అందుకే త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో తమ సంస్థ పోటీ చేయడం లేదని అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుడు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి వేడుకల సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఎవరు మద్దతు కోరినా ఇస్తామని, అవసరమైన చోట తాను స్వయంగా ప్రచారం చేస్తానని కవిత ప్రకటించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండానే ప్రభుత్వం ఎన్నికలకు వెళ్తోందని, దీనిపై కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు బీసీలను మభ్యపెడుతున్నాయని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ తుది దశకు చేరుతుందనే నమ్మకం తనకు లేదని కవిత అన్నారు. "గుంపు మేస్త్రీ (రేవంత్ రెడ్డి), గుంట నక్క (హరీష్ రావు) ఇద్దరూ కలిసే ఉన్నారు. విచారణ పేరుతో డ్రామాలు ఆడుతున్నారు" అని ఘాటుగా విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని డైవర్ట్ చేయడానికే హరీష్ రావుకు నోటీసులు ఇచ్చి హడావిడి చేస్తున్నారని ఆరోపించారు. కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు కసరత్తు వేగంగా జరుగుతోందని, జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉందని హింట్ ఇచ్చారు. పార్టీ పేరు ఇంకా ఖరారు కాలేదని, 'తెలంగాణ రాష్ట్ర జాగృతి సమితి' అనే సూచనలు వస్తున్నాయని తెలిపారు. తన ప్రధాన టార్గెట్ హరీష్ రావు అని, కేటీఆర్‌ను కూడా వదిలేది లేదని, బలమైన పొలిటికల్ ఎజెండాతో ముందుకు వస్తానని స్పష్టం చేశారు. తాను ఇప్పుడు బీఆర్ఎస్‌లో లేనని, కేసీఆర్ నోటీసుల అంశం తనకు తెలియదని చెప్పారు. ట్యాంక్ బండ్ పై ముచ్చర్ల సత్యనారాయణ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, సికింద్రాబాద్‌ను ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మార్చి 10వ తేదీతో 'జాగృతి జనంబాట' ముగుస్తుందని, ఆ తర్వాత మంత్రుల అవినీతిపై ర్యాంకులు ప్రకటిస్తామని హెచ్చరించారు.

# మావోయిస్టు అడ్డాలో పోలీసుల పాగా

## కర్రెగుట్టలో వెలిసిన సీఆర్‌పీఎఫ్ క్యాంప్




**ములుగు, జనవరి 21:** దశాబ్దాలుగా మావోయిస్టులకు సురక్షిత ప్రాంతంగా, వారి ఆయుధ కర్మాగారాలకు , ముఖ్య నాయకులకు షెల్టర్ జోన్‌గా ఉన్న ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కర్రెగుట్ట అటవీ ప్రాంతం ఇప్పుడు పోలీసుల అధీనంలోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంలో భాగంగా, వెంకటాపురం మండలం పామునూరు గ్రామ పరిధిలోని కర్రెగుట్టలపై నూతనంగా ఎఫ్ఓబి బేస్ క్యాంప్‌ను అధికారులు ప్రారంభించారు. సీఆర్‌పీఎఫ్ 39వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బేస్ క్యాంప్‌ను సీఆర్‌పీఎఫ్ ఐజీ త్రివిక్రమ్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది దేశ భద్రతా చరిత్రలో ఒక గొప్ప రోజని అభివర్ణించారు. తెలంగాణ ప్రభుత్వ చొరవతో, మురుమూరు బేస్ క్యాంప్ ఏర్పాటు చేసిన కేవలం రెండు నెలల వ్యవధిలోనే దుర్భేద్యమైన కర్రెగుట్టలపై పట్టు సాధించి ఈ రెండో క్యాంప్‌ను ఏర్పాటు చేయడం విశేషమని ఆయన కొనియాడారు. ఈ బేస్ క్యాంప్ ఏర్పాటు వెనుక అధికారుల , ఇంజనీర్ల అలుపెరగని కృషి దాగి ఉంది. వాజేడు మండలం మొరుమూరు బేస్ క్యాంప్ నుండి కర్రెగుట్టల వరకు సుమారు 8.3 కిలోమీటర్ల మేర దట్టమైన అటవీ ప్రాంతంలో రహదారిని నిర్మించారు. భారీ యంత్రాలు, క్రైన్‌ల సహాయంతో గుట్టలపై విశాలవంతమైన రహదారిని నిర్మించడానికి అధికారులు సుమారు 50 రోజుల పాటు అహోరాత్రులు శ్రమించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తి కావడంతో ఇప్పుడు బలగాల రాకపోకలు సులభతరం కావడమే కాకుండా, మావోయిస్టుల కదలికలకు అడ్డుకట్ట పడింది. బేస్ క్యాంప్ ప్రారంభం అనంతరం ఐజీ విక్రమ్ పామునూరు గ్రామ-స్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో జెల్లా, డోలి, తడపాల మీదుగా మరిన్ని రహదారులు నిర్మించి బేస్ క్యాంప్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టుల ముఖ్య క్యాడర్ ఇప్పటికే లొంగిపోయారని, ప్రస్తుతం కొన్ని చిన్న పార్టీలు మాత్రమే మిగిలి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వారు కూడా తెలంగాణ పోలీసులు పిలుపునిచ్చిన 'పోరు కన్నా ఊరు మిన్న' కార్యక్రమం ద్వారా లొంగిపోయి, ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాసాన్ని అందిపుచ్చుకుని జనజీవన స్రవంతిలో కలవాలని ఆయన పిలుపునిచ్చారు. కర్రెగుట్టల నుంచి పలు గ్రామాల దిశగా రహదారి పనులు చకచకా సాగుతుండటంతో స్థానిక గిరిజన గ్రామాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రభుత్వ పథకాలు నేరుగా తమ దరికి చేరుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల రాకతో భద్రతా భావం పెరిగిందని, కర్రెగుట్టలు ఇకపై మావోయిస్టుల స్థావరాలుగా కాకుండా అభివృద్ధికి కేంద్రాలుగా మారుతాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట

## అన్ని వర్గాల సంక్షేమమే మా లక్ష్యం ■ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**జగిత్యాల, జనవరి 21:** తెలంగాణలో విద్య, వైద్యం, అన్ని వర్గాల సంక్షేమంతోపాటు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. జగిత్యాల జిల్లా ధర్మపురిలో బుధవారం రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనం, రూ.10 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనం, రూ.17 కోట్లతో వాటర్ ప్లాంటు నిర్మాణం, రూ.2 కోట్ల అంచనా వ్యయంతో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం. ఒకే ప్రాంగణంలో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించాం. పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని మేం నమ్ముతున్నాం. వెనుకబడిన వర్గాలు చదువులు, ఉద్యోగాల్లో, సమాజ నిర్మాణంలో ముందుకు రావాలంటే ప్రభుత్వం తరఫున చేయాల్సిన కృషి చేస్తున్నాం. అభివృద్ధి అంటే కేవలం భవనాల నిర్మాణం కాదు, ప్రజల జీవితాల్లో మార్పు రావడం. ఎన్నికల సమయంలో చేసిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. పారదర్శకత, నిబద్ధత, సంకల్పంతో ముందుకు సాగుతున్నాం' అని భట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, అడ్లూరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ సిద్ధం

- కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తివేయడం ఖాయం
- స్థానిక సమస్యలే ఎజెండాగా ఎన్నికలకు వెళ్తాం
- బీఆర్ఎస్‌వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, జనవరి 21:** రానున్న మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో జరిగిన చిట్‌చాట్‌లో ఆయన పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయడం అంటే జిల్లాల రద్దుకు అంగీకరించడమేనని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాల పునర్విభజన పేరుతో సిరిసిల్ల, సిద్దిపేట, వనపర్తి, నిర్మల్ వంటి కొత్త జిల్లాలను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ అంశాన్నే మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన అస్త్రంగా ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. శివరాత్రి లోపలే మున్సిపల్ ఎన్నికలు ముగిసే అవకాశం ఉందని, స్థానిక సమస్యల ఆధారంగానే ప్రజలు తీర్పు ఇస్తారని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో స్థానిక నేతలకే ప్రాధాన్యత ఇస్తామని, ప్రతి ఉమ్మడి జిల్లాకు ఇంచార్జ్‌లను నియమించామని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని "రాము.. రెమో" అని సంబోధిస్తూ విమర్శించారు. ఒకవైపు ఫార్ములా-ఈ రేసులో గ్రీన్ కో కంపెనీది కుంభకోణం అంటూనే, మరోవైపు దావోస్‌లో అదే కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరపడం ప్రభుత్వ ద్వంద్వ నీతికి నిదర్శనమని మండిపడ్డారు. సింగరేణి బొగ్గు గనుల విషయంలో మంత్రులు మౌనంగా ఉన్నారని, దీనిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్నికల్లో కేసీఆర్ లేదా తాను ప్రచారం చేసేది ఏమీ ఉండదని, లోకల్ ఎన్నికలు కాబట్టి స్థానిక నాయకులే ప్రచారాన్ని నడిపిస్తారని కేటీఆర్ స్పష్టం చేశారు. బస్తీ బాట కార్యక్రమం ద్వారా ఇప్పటికే ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నామని, పదేళ్ల బీఆర్ఎస్ పాలన - రెండేళ్ల కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని చెప్పారు.



## కుక్కల గురించి కాదు..

# భర్తలను చంపుతున్న వారి సంగతేంటి

## రేణు దేశాయ్‌కు వీహెచ్ చురకలు

**హైదరాబాద్, జనవరి 21:** రేణు దేశాయ్.. అమల లాంటి వాళ్ళు కుక్కలను చంపొద్దని అంటున్నారని.. మూగ జీవుల గురించి బాగానే మాట్లాడుతున్నారు.. భర్తలను చంపుతున్న భార్యల సంఖ్య పెరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు అన్నారు. ఒకప్పుడు భర్త కోసం సతిసావిత్రి యముడితో పోరాడింది.. నేడు భర్తలను భార్య.. భార్యలను భర్తలు చంపుకునేది పెరిగిందన్నారు. ఇలా చేస్తుకుంటూపోతే పిల్లల సంగతి ఏంటి..? అని ప్రశ్నించారు. తాజాగా బుధవారం మీడియాతో మాట్లాడిన వీహెచ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ అంశాలపై విద్యావంతులు.. మేధావులు ఆలోచించాలని సూచించారు. ఈ తరహా హత్యలను ఆపేందుకు ప్రయత్నం చేయాలన్నారు. మహిళా సంఘాలు కూడా సమావేశాలు పెట్టి ఆలోచించాలని సూచించారు.ఇదిలా ఉండగా.. జంతు ప్రేమికురాలిగా, సామాజిక అంశాలపై స్పందించే వ్యక్తిగా గుర్తింపు పొందిన సినీ నటి రేణు దేశాయ్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి ఆమె ఏకంగా దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పునే సవాల్ చేస్తూ, వీధి కుక్కల హత్యలపై తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తూ వాటిని చంపాలని చూస్తున్న వారికి 'పిచ్చి పట్టింది' అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై రేణు దేశాయ్ కఠినంగా స్పందించారు. 'మొత్తం న్యాయం అనేది ఒక జోక్ అయిపోయింది. దానికి నేనే సాక్ష్యం' అంటూ ఆమె తీవ్రమైన విమర్శలు చేశారు. ఈ తీర్పు ఇచ్చిన జడ్జికి కుక్కల మీద ఏదైనా వ్యక్తిగత ద్వేషం ఉండి ఉండవచ్చని, ఇది మానవత్వంతో ఇచ్చిన తీర్పు కాదని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై తాజాగా వీహెచ్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

## రాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో

# నిలబడగలరా

## నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

## టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్, జనవరి 21:** శ్రీరాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడే దమ్ము బీజేపీకి ఉందా అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని.. కాంగ్రెస్ తోనే నిజామాబాద్ అభివృద్ధి సాధ్యమని అన్నారు బుధవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బీజేపీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని.. వాటిపై నోటీసులు ఇస్తే బాధ ఎందుకని అన్నారు.సింగరేణి విషయంలో పస లేని ఆరోపణలు చేస్తున్నారని.. సింగరేణి కాంట్రాక్టులు బీఆర్ఎస్ హయాంలో జరిగినవి అని అన్నారు. ఆరోపణలపై ఆధారాలు ఉంటే చర్చకు సిద్ధంగా ఉన్నామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో 20 శాతం ఎక్సెస్ టెండర్లు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక అన్ని శాఖలను ప్రక్షాళన చేశామని.. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుతున్నామని అన్నారు. కేటిఆర్, హరీష్ రావులు బట్ట గాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని.. ఎన్నికల లబ్దికోసం నోటీసులు ఇస్తున్నారనేది సమంజసం కాదని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత నేరం..అలాంటి నేరం బీఆర్ఎస్ నాయకులు చేసారని.. సినీ నిర్మాత తారలు,స్వంత పార్టీ ఎమ్మెలేల ఫోన్ లు కూడా ట్యాప్ చేసారని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిట్ విచారణలో రాజకీయ కక్ష కోణం ఎక్కడా లేదని.. నిజంగా తప్పు చేయకుంటే వివరణ ఇచ్చే ప్రయత్నం చేయాలని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ ఇచ్చిన సింగరేణి కాంట్రాక్టులు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన టెండర్లపై చర్చకు రావాలని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిఎం బంధువు సృజన్ రెడ్డిపై ఆరోపణలు చేసి దెబ్బ తీయాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

# సింగరేణిపై బీఆర్ఎస్ దుష్ప్రచారం

## కవిత ప్రశ్నలకు సమాధనం చెప్పండి: పొన్నం



**హైదరాబాద్, జనవరి 21:** సింగరేణిపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. గత ప్రభుత్వం 30 శాతం అధిక కేటాయింపులతో టెండర్లు అప్పగించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్టులు పొందిన వాళ్లు.. ఇప్పుడు చెడ్డవాళ్లయ్యారా అని మంత్రి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పొన్నం మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ఎంతో అవినీతి జరిగినట్లు కవిత చెప్పారని.. ఆమె ప్రశ్నలకు ఆ పార్టీ నేతలు సమాధానం ఇవ్వలేదన్నారు. హిల్ట్ పాలసీలపైనా ఇలాగే ఆరోపణలు చేశారని.. అసెంబ్లీలో చర్చ పెడితే బహిష్కరించి పారిపోయారని చెప్పారు.




సంపాదకీయం

# లోక్‌పాల్‌తోనే రాజకీయ అవినీతికి అడ్డుకట్ట!

**త్వం శుంఠ అంటే..త్వం శుంఠ** అన్నట్లుగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు నడుస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి తెగించడం..వేలకోట్లు సంపాదించడం..అధికారం పోయాక, అధికారంలో ఉన్న పార్టీల అవినీతి గురించి ప్రశ్నించడం చూస్తున్నాం. అధికారంలో ఉన్న వారు, అధికారంలో ఉండి విపక్షం లోకి వచ్చిన వారు చేసిన అవినీతి వల్ల ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కోలుకోలేని అప్పుల్లో కూరుకుని పోయాయి. ఇది వాస్తవం. విభజన వల్ల జరిగిన మేలు ఇదే. ఇందుకు నాలుగు పార్టీల నాయకులు బాధ్యులు. బిఆర్‌ఎస్‌గా మారిన టిఆర్‌ఎస్, కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపాలు ఈ అప్పులకు బాధ్యత వహించాలి. తెలుగు రాష్ట్రాల అప్పులను ఈ పార్టీల నుంచి వసూలు చేయాలి. అప్పుడే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుండి బయటపడతాయి. ఇకపోతే నేతలకు సవాళ్లు విసురకోవడం అలవాటుగా మారింది. అధికారంలో ఉండగా తాము చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు, ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలను నిందస్తున్నారు. ఇందులో ఎవ్వరేమీ తక్కువ తినలేదు. అందుకే రాజకీయ అవినీతిపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరగాలి. సాధారణ పోలీసులతో ఇది సాధ్యం కాదు. ప్రత్యేక వ్యవస్థను రూపొందించాలి. అన్నా హజారే కోరినట్లుగా లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలి. అప్పుడే స్వతంత్ర దర్యాప్తు కొనసాగుతుంది. అవినీతిపై నిగ్గు తేలుస్తారు. రాజీకయ పార్టీలు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలకు చట్టాలు తేవాలి. ప్రస్తుత సమాజంలో బాగా వేళ్లూనుకున్న అవినీతి ఎక్కడయినా ఉందంటే అది రాజకీయ పార్టీల్లోనే. పటిష్ట లోక్‌పాల్ వ్యవస్థ ద్వారానే అవినీతి నేతలను శిక్షించగలం. అందుకు ప్రజా ఉద్యమాలు రావాలి. ఆప్ ఉద్యమంలా కాకుండా ప్రజలు, మేధావులు కలసి ఉద్యమించాలి. ఇక తెలుగు రాష్ట్రాల విషయాలకు వస్తే జగన్, వైకాపా అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కెసిఆర్, ఆయన కుటుంబం, బిఆర్‌ఎస్ నేతల అవినీతిపైనా చర్యలు ముందుకు సాగడం లేదు. తాజాగా కాంగ్రెస్ అవినీతి బట్టబయలు అయ్యింది. ఈ క్రమంలో వీరి అవినీతిపై చర్యలు ఉంటాయనుకోవడం కూడా అత్యాశే అవుతుంది. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. రెండేళ్లుగా సాలీడు దారంలా సాగుతోంది. ఇందులో భాగంగా తాజాగా మాజీ మంత్రి హరీష్‌రావును సిట్ అధికారులు 7 గంటలపాటు విచారించారు. సిట్ విచారణపై ఇప్పుడు బిఆర్‌ఎస్ నేతలు ఎదురుదాడికి దిగుతున్నారు. రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే నాకు నోటీసులు ఇవ్వడం కాదని, రాజకీయంగా కొట్లాడుదాం అని హరీష్ రావు సవాల్ విసిరారు. కాళేశ్వరం సహా అనేక అవినీతి కేసులు ఉన్నా ఆ పార్టీ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారు. వారి అవినీతిని ప్రశ్నిస్తున్న అధికార కాంగ్రెస్ నేతలు తామూ అవినీతి బురదలో కూరుకుపోయారు. ఒక్కో మంత్రి మీద ఒక్కో అవినీతి బయటపడుతోంది. దీనినిబట్ట అవినీతి రాజకీయ పార్టీల హక్కుగా మారిందని అర్థం చేసుకోవాలి. ఫోన్ ట్యాపింగ్, ఈ కార్ రేసు, కాళేశ్వరం వంటివననీ పిచ్చకుంట్ల, లొట్టపీసు కేసులని బిఆర్‌ఎస్ వాదిస్తోంది. కాగ్రెస్ పై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర లోనే ఉన్నాయని హరీష్ రావు వ్యాఖ్యానించడం, ఆయన తప్పించుకునే రాజకీయ తెలివిని ప్రదర్శించారని గుర్తించాలి. ఇకపోతే సింగరేణి సంస్థ నిబంధనలు మార్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన బావమరిదికి రూ.1,600 కోట్ల టెండర్లు కట్టబెట్టారని బిఆర్‌ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. బొగ్గు కుంభకోణంపై నిగ్గు తేల్చడం కోసం సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ అనేక కుంభకోణాలకు పాల్పడిందని, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు. మంత్రుల వద్ద వాటాల పంచాయితీ నడుస్తున్నదని దుయ్యబట్టారు. గతంలో సింగరేణిపై ఏ ప్రభుత్వం కూడా అజమాయిషి చేయలేదని, కానీ, రేవంత్ సర్కార్ మాత్రం అజమాయిషీ చేస్తూ, తద్వారా సంస్థను నిర్వీర్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. మొత్తానికి వజ్రాన్ని వజ్రంతోనే కోయాలని అంటారు. అవినీతి ఆరోపణలను అవినీతి ఆరోపణలతో తిప్పికొట్టడం ఇప్పుడు రాజకీయ పార్టీలకు అలవాటుగా మారింది. సింగరేణి సంస్థకు నష్టం చేకూరేలా చేస్తున్నారన్న ఆరోపణలు వచ్చినప్పుడు దానిని సరిదిద్దుకొని సంస్థ ఖజానాకు గండి పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీది. సింగరేణిపై కాంగరెస్, బిఆర్‌ఎస్ పార్టీలు గద్దల్లా పడి దోచుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. బొగ్గు మంత్రిగా ఉన్నా కిషన్ రెడ్డి ఏం చేస్తున్నట్లు అన్నది చెప్పాలి. కేంద్రం నిజాయితీగా ఎందుకు వ్యవహరించడం లేదు. అవినీతిపరులను ఎందుకు బోను ఎక్కించడం లేదు. ఇవన్నీ శేష ప్రశ్నలు. సాధారణ టెండర్లలోనూ బిడ్ వేసే ముందు కాంట్రాక్టర్లు పనిచేసే ప్రాంతాన్ని సందర్శించి టెండర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న వివరాలతో బేరీజు వేసుకుంటారు. ప్రీబిడ్ సమావేశంలో తమ అనుభవాలు, సమస్యలు, అభ్యంతరాలను అధికారుల ముందు ఉంచి పరిష్కారాలు, వెసులుబాట్లను ప్రతిపాదిస్తారు. కానీ సింగరేణి టెండర్లు మైనింగ్‌కు సంబంధించినవైనందున భౌగోళిక పరిస్థితులతో ముడిపడి ఉంటుంది. అవినీతి వ్యవహారాలు పునరావృతం కాకుండా ఉండాలంటే కచ్చితంగా టెండర్ నోటిఫికేషన్‌లోనే కొత్త షరతులు పెట్టాల్సి ఉంటుంది. ఒడిశా అంగూల్ జిల్లాలోని నైని కోల్ బ్లాక్‌ను 2015లో దక్కించుకున్న సింగరేణి సంస్థ, 2200 ఎకరాల విస్తీర్ణంలోని ఆ బ్లాకులో 200 ఎకరాల విస్తీర్ణానికి బీఆర్‌ఎస్ హయాంలోనే టెండర్లు పూర్తి చేసి, పనులు అప్పగించింది. కాంపిటీటివ్ బిడ్డింగ్ విధానంలో ఐదేండ్ల పాటు బొగ్గు వెలికితీతకు పిలిచిన ఆ టెండర్లలో ఐదు సంస్థలు పోటీపడ్డాయి. చివరికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చెందిన వీపీఆర్ సంస్థ టెండర్ దక్కించుకున్నది. రోజుకు 30వేల క్యూబిక్ మీటర్ల ఓబీని ఈ సంస్థ వెలికి తీస్తున్నది. అతను కూడా రాజకీయ పార్టీకి చెందిన వాడే ఆవడంతో అవినీతికి ఆస్కారం ఏర్పడింది. టెండర్ విధానాన్ని పారదర్శకంగా నిర్వహించాలనుకుంటే సైట్‌ను పరిశీలించిన ప్రతి కంపెనీకి ఇప్పటికే సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉన్నది. ఆ మేరకు సుశీ కంపెనీతో పాటు పలు కంపెనీలు కూడా పదేపదే అధికారులకు ఫోన్ చేసి తమకు సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతున్నా అధికారులు జారీ చేయలేదంటే.. ప్రభుత్వ పెద్దల ఆదేశాల కోసం వేచి చూస్తున్నారనేది బహిరంగ రహస్యం. అయితే నైనీ టెండర్లకు సంబంధించి అసలు ఈ సర్టిఫికెట్ ఎవరు జారీ చేయాలనే దానిపైనా సింగరేణిలో స్పష్టత లేదనే ప్రచారం జరుగుతుందంటే ప్రక్రియ ఎంత గుడ్డిగా కొనసాగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యవహారంలో విచారణ జరగాలి. కాంగ్రెస్ పాలనలో వస్తున్న ఆరోపణలపై విచారణ జరగాలి. బిఆర్‌ఎస్ పదేళ్ల పాపాలపైనా విచారణ సాగాలి. చంద్రబాబు, జగన్ పాపాలపైనా విచారణ జరగాలి. అందుకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం.

# 26-26 ఉగ్రకుట్రకు ప్లాన్

- రిపబ్లిక్ డే రోజున భారత్‌లో దాడులకు స్కెచ్
- నిఘా వర్గాల హెచ్చరికలు



**న్యూఢిల్లీ, జనవరి 21:** గణతంత్ర దినోత్సవాన్ని లక్ష్యంగా చేసుకుని భారత్‌లో ఉగ్రదాడులు జరిగే అవకాశాలున్నాయని నిఘా వర్గాల తాజా సమాచారం. ఈ సమాచారంతో ఢిల్లీలో భద్రతా బలగాలు బుధవారంనాడు అప్రమత్తమయ్యాయి. పాకిస్థాన్ నిఘా సంస్థ ఐఎస్‌ఐ ఈ ఉగ్రదాడులకు సహకరించనున్నట్లు నిఘా వర్గాలు పేర్కొన్నాయి. జనవరి 26న దేశంలోని పలు ప్రాంతాల్లో జరిపే ఈ దాడులకు '26-26' అనే కోడ్ నేమ్ పెట్టినట్టు తెలిపాయి. దేశంలోని పలు ఆలయాలు, నగరాలతో పాటు అయోధ్యలోని రామాలయం, జమ్మూలోని రఘునాథ్ ఆలయం ఉగ్రవాదుల టా÷-గ్గ÷ట్‌లో ఉన్నట్టు భద్రతా బలగాలు తెలిపాయి. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థ జైషే మహ్మద్, పంజాబ్ బేస్ట్ గ్యాంగ్‌స్టర్లతో ఐఎస్‌ఐ ఈ ఉగ్రదాడులకు ఎ÷-లాన్ చేస్తున్నట్టు పేర్కొన్నాయి. గత నవంబర్‌లో ఎర్రకోట వెలుపల జరిగిన కారుబాంబు పేలుడు ఘటన వెనుక జైషే మహ్మద్ ఉంది. కాగా, నిఘా వర్గాల సమాచారంతో అప్రమత్తమైన అధికారులు జమ్మూకశ్మీర్, ఢిల్లీ, పంజాబ్ వంటి కీలక ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. అనుమానితుల పోస్టర్లను ఢిల్లీలో పలు చోట్ల ఏర్పాటు చేశారు. ప్రధానంగా బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాల్లో వీటిని ఉంచారు.గత ఏడాది ఏప్రిల్‌లో లష్కరే తొయిబా ఉగ్రసంస్థ పహల్గాంలో జరిపిన ఉగ్రదాడిలో 26 మంది టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. గత వారం లష్కరే సంస్థ జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదానికి కట్టుబడి ఉన్నామని బహిరంగంగా ప్రకటించింది. హిందువులకు వ్యతిరేకంగా లష్కరే కమాండర్ విద్వేషపూరిత ప్రసంగం చేశాడు. హిందువుల కుత్తుకలు కోసినప్పుడే 'ఫ్రీడం' సాధ్యమని పీఓకేలో జరిగిన ఒక కార్యక్రమంలో అబూ మూసా కశ్మీరీ చేసిన ప్రసంగం వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. పహల్గాం ఉగ్రదాడికి ముందు కూడా కశ్మీరీ ఇలాంటి వ్యాఖ్యలే చేశాడు. దీంతో భారత్‌పై దాడులకు మరింత భారీ కుట్ర చేసే అవకాశాలు ఉండవచ్చని నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి.

# ఐరోపా దేశాల తీరుపై ట్రంప్ అసహనం

**అమెరికాలో ఆర్థికంగా అభివృద్ధి సాధించాం**

**గ్రీస్ లాండ్‌పై వెనకడుగు లేదన్న ట్రంప్**




**దావోస్, జనవరి 21:** ఐరోపా దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఐరోపా కూటమి సరైన దిశలో వెళ్లడం లేదని విమర్శించారు. పెద్దఎత్తున వచ్చే వలసలపై ఇక్కడ నియంత్రణ లేదన్నారు. స్విట్జర్లాండ్ లోని దావోస్ వేదికగా జరుగుతున్న 'ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో పాల్గొని ప్రసంగించిన ఆయన.. తన పాలనలో అమెరికా అభివృద్ధి పథంలో అద్భుతంగా దూసుకెళ్తుందన్నారు. దేశంలో ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేశామని, ప్రపంచ ఆర్థిక ఇంజిన్‌గా అమెరికా నిలుస్తోందన్నారు. ఈ సదస్సుకు హాజరైన ఎంతో మంది మిత్రులు, కొందరు శత్రువులకు శుభాకాంక్షలు. నన్ను ఎన్నుకున్నందుకు అమెరికా ప్రజలు సంతోషంగా ఉన్నారు. రెండేళ్ల క్రితం మాది నిర్జీవ ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు మళ్లీ సజీవంగా మారింది. ఐరోపాలో కొన్ని ప్రాంతాలకు ఇంకా గుర్తింపు లేదు. ఈ ఖండం అంటే నాకు చాలా ఇష్టం. కానీ, అది సరైన దిశలో వెళ్లడం లేదు. గతంలో జరిగిన నష్టాలను పునరుద్ధరించుకునేందుకు విదేశాలపై సుంకాలు పెంచుతున్నాం. ఇప్పటికే చాలా వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకున్నాం అని వివరించారు. అమెరికా వృద్ధిపథంలో దూసుకెళ్తోంది. ఎంతో కాలం వెనెజువెలా కూడా అద్భుతంగా ఉండేది. కానీ, సొంత విధానాలతో వాళ్లకు వాళ్లే నాశనం చేసుకున్నారు. దాడి తర్వాత మాతో డీల్ కుదుర్చుకున్నారు. విండ్‌మిల్స్‌ను తయారు చేసి ఐరోపాకు అమ్ముతున్న చైనా భారీగా లాభాలు పొందుతోంది. పక్షులకు హాని కలిగించే, ప్రకృతిని నాశనం చేసే వాటిని తెలివితక్కువ వారే కొంటారు. ఎనర్జీతో నగదు సంపాదించుకోవాలి కానీ కోల్పోకూడదు అని ట్రంప్ హితవు పలికారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన సామ్రాజ్యవాద ధోరణిని కొనసాగిస్తున్నారు. ఇటీవలే వెనిజువెలా అధ్యక్షుడిని కిడ్నాప్ చేసి.. అక్కడి ప్రభుత్వాన్ని తన గుప్పిట్లోకి తెచ్చుకున్న ట్రంప్.. ఈసారి దావోస్ సదస్సులో గ్రీన్‌లాండ్‌ను హస్తగతం చేసుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ నేతల ముందే తాము మంచుముక్కను మాత్రమే అడుగుతున్నామని, అది కూడా గ్రీన్‌లాండ్‌కు రక్షణకోసమేనని ఆయన అన్నారు. అంతేకాదు ప్రపంచ ఆర్థిక సదస్సు సాక్షిగా 'భారత్, పాకిస్థాన్ యుద్ధాన్ని నేనే ఆపాను' అని ట్రంప్ పాత పాటే మళ్లీ పాడారు. ఈ ప్రపంచంలో గ్రీన్‌లాండ్‌ను సురక్షింతంగా చూసుకోగల దేశం అమెరికా మాత్రమే. వ్యూహాత్మక స్థావరమైన ఈ దేశాన్ని మేము కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. మా ప్రతిపాదనకు అవును, కాదు అని ఎంతమంది చెబుతారు. ఏదిఏమైనా అమెరికా మాత్రం గ్రీన్‌లాండ్‌ను వదులుకోదు. ఇక నాటోకు మేము చాలా నిధులు ఇస్తున్నాం. కానీ, బదులుగా మెరికాకు ఏమాత్రం లబ్ది చేకూరడం లేదు. యూరప్ సరైన మార్గంలో వెళ్లడం లేదు. కానీ, యూరప్ సంరక్షణకు అమెరికా ఎల్లప్పుడూ ప్రాధాన్యమిస్తుంది. అయితే.. వామపక్ష విధానాల కారణంగా యూరప్ శక్తిసామర్థ్యాలు దారుణంగా తగ్గిపోయాయి. గ్రీన్ ఎనర్జీ, భారీగా వలసలు.. ఆ ప్రాంతాన్ని ఘోరంగా దెబ్బతీశాయి' అని ట్రంప్ వెల్లడించారు.


# నాకేదైనా జరిగితే ..ఇరాన్ ఔట్

**ట్రంప్ సంచలన వ్యాఖ్యలు**

**వాషింగ్టన్, జనవరి 21:** ఇరాన్‌ను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తనపై ఇరాన్ హత్యకు పాల్పడితే.. ఆ దేశాన్ని అమెరికా భూస్థాపితం చేస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో ఓ మీడియా సంస్థ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తనపై ఏదైనా హత్యాయత్నం జరిగి, దాని వెనక ఇరాన్ హస్తం ఉందని తేలితే.. ఆ దేశాన్ని తుడిచిపెట్టేయాలని తన సలహాదారులను ఆదేశించినట్లు ట్రంప్ ఇప్పటికే ఓసారి వ్యాఖ్యలు చేశారు. తాజాగా మరోసారి అదేతరహా హెచ్చరికలు చేశారు. కాగా.. డిసెంబర్ నుంచి పాలకులకు వ్యతిరేకంగా ఇరాన్ ప్రజలు నిరసనలు చేపడుతున్నారు. దీంతో తమ దేశంలో నెలకొన్న ఆందోళనలకు అమెరికా అధ్యక్షుడే కారణమని ఆయతుల్లా అలీ ఖమేనీ ఆరోపించగా.. ఇరాన్‌లో కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని ఆ నిరసనకారులకు ట్రంప్ మద్దతు పలుకుతున్న సంగతి తెలిసిందే. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఖమేనీ పాలన అంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలపై ఇరాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ నాయకుడే లక్ష్యంగా ఏదైనా దురాక్రమణ జరిగితే.. దానిని తాము దీటుగా ఎదుర్కొంటామని హెచ్చరించింది. ఇక ఈ నిరసనల్లో 5వేల మంది మృతి చెందినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. 26వేల మంది వరకు అరెస్టయినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ మరణాలకు అమెరికానే కారణమని ఖమేనీ నిందించారు.

# ఢిల్లీలో మరోమారు క్షీణించిన గాలి నాణ్యత





**న్యూఢిల్లీ, జనవరి 21:** ఢిల్లీలో గాలి నాణ్యత మరింతగా క్షీణించాయి. గతంకంటే గాలి నాణ్యతలు కొంత మెరుగుపడినప్పటికీ.. ఎక్యూఐ స్థాయిలు వెరీపూర్ కేటగిరీలోనే కొనసాగతున్నాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఎక్యూఐ 339గా వద్ద నమోదైంది. దీంతో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) వీటి స్థాయిల్ని వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. మంగళవారం ఎక్యూఐ 395 స్థాయిల వద్ద నమోదైంది. నిన్నటికంటే ఈరోజుకి గాలి నాణ్యతలు మెరుగుపడ్డాయని సిపిసిబి వెల్లడించింది. ÷ూగా, ఢిల్లీలో 30 వాతావరణ పర్యవేక్షణా కేంద్రాల్లో గాలి నాణ్యతలు 'వెరీ పూర్' కేటగిరీలోనే నమోదయ్యాయి. ఎనిమిది కేంద్రాల్లో పూర్ కేటగిరీలో ఎక్యూఐ స్థాయిలు నమోదైనట్లు సమీర్ యాప్ సమాచారం తెలిపినట్లు సిపిసిబి పేర్కొంది. ఇక ఢిల్లీలో జహంగిర్‌పూర్‌లో గాలి నాణ్యతలు పేలవంగా నమోదయ్యాయి. అక్కడ ఎక్యూఐ స్థాయిలు 390గా నమోదైనట్లు సిపిసిబి పేర్కొంది.

# సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు

**ముమ్మాటికీ విద్వేషపూరితమే: మద్రాస్ హైకోర్టు**



**చెన్నై, జనవరి 21:** తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ 2023లో సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ విద్వేష పూరితమైనవే అని మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు విద్వేషపూరిత ప్రసంగమేనని వ్యాఖ్యానించింది. ఉదయనిధి వ్యాఖ్యలను విమర్శిస్తూ.. భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంపై దాఖలైన కేసును హైకోర్టు కొట్టేసింది. ఉదయనిధి 2023లో చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ.. మాలవీయ చేసిన పోస్టు నేరం కిందకు రాదని పేర్కొంది. సనాతన ధర్మాన్ని అనుసరించేవారే లక్ష్యంగా చేసిన రెచ్చగొట్టే ప్రసంగానికి అది ప్రతిస్పందన మాత్రమేనని స్పష్టం చేసింది. ఉదయనిధి ఉపయోగించిన పదజాలంపై అసహనం వ్యక్తంచేస్తూ.. ఆయన చేసిన వ్యాఖ్యలు విద్వేష పూరిత ప్రసంగం కిందకే వస్తాయని పేర్కొంది. తమిళనాడులో మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఎలాంటి కేసు నమోదు కాలేదని, ఇతర రాష్ట్రాల్లో కొన్ని కేసులు నమోదైన విషయాన్ని ప్రస్తావించింది. సెప్టెంబరు 2023లో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అని వ్యాఖ్యానించారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. దీనిపై అప్పట్లో దేశవ్యాప్తంగా దుమారం చెలరేగింది.

# 16 మందికి ఐఏఎస్‌లుగా పదోన్నతి

# చరిత్రలో నిలిచిపోయే ఘట్టం

- తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వీ లచ్చిరెడ్డి
- సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ రామకృష్ణారావుకు జేఏసీ కృతజ్ఞతలు
- ఉద్యోగుల పెండింగ్ సమస్యలపై సీఎస్‌కు వినతిపత్రం అందజేత



**సమయం న్యూస్, హైదరాబాద్:** రాష్ట్రంలో గ్రూప్-2 కేడర్‌లో డిప్యూటీ తహసీల్దార్లుగా ప్రస్థానం ప్రారంభించిన 16 మంది అధికారులకు ఏకకాలంలో ఐఏఎస్ (కన్‌ఫర్డ్) హోదా లభించడం ఒక అరుదైన రికార్డు అని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వీ. లచ్చిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జేఏసీ నాయకులతో కలిసి ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏనాడు కూడా ఒకేసారి 16 మంది ఐఏఎస్‌లుగా పదోన్నతి కల్పించిన సందర్భం లేదన్నారు. ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, ఇతర ప్రభుత్వ పెద్దల సహకారం, కృషితోనే సాధ్యమైందన్నారు. ఈ సందర్భంగా ఐఏఎస్‌లుగా పదోన్నతి పొందిన 16 మందికి లచ్చిరెడ్డి, ఇతర జేఏసీ నాయకులు పేరుపేరున శుభాకాంక్షలు తెలిపారు.

### సీఎస్ దృష్టికి ఉద్యోగుల సమస్యలు..

రాష్ట్రంలోని వివిధ విభాగాలలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి కోరారు. ఉద్యోగులకు న్యాయబద్ధంగా రావాల్సిన బిల్లులు, ఇతర సౌకర్యాలను కల్పించాలన్నారు. బుధవారం తెలంగాణ ఉద్యోగుల చైర్మన్ వీ లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును కలిసి సమస్యలపై వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లచ్చిరెడ్డి విభాగాల వారీగా సమస్యలను సీఎస్‌కు వివరించారు. రాష్ట్రంలో రెవెన్యూ శాఖలో తహశీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించాలని కోరారు. అర్హులైన తహశీల్దార్లు ఉన్నప్పటికీ వీరికి పదోన్నతి కల్పించడం లేదని గుర్తు చేశారు. వివిధ విభాగాలలో ఖాళీగా ఉన్న డిప్యూటీ కలెక్టర్ల పోస్టుల వివరాలను కూడా సీఎస్ దృష్టికి తేవడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం 2025ఉ26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి, రెండవ త్రైమాసికాల కోసం తహసీల్దార్లకు నెలకు రూ.33,000 చొప్పున అద్దె వాహనాల ఖర్చులను మంజూరు చేసిందన్నారు. దాని ప్రకారం తహసీల్దార్లు ట్రెజరీలు, పే అండ్ అకౌంట్స్ కార్యాలయాలలో బిల్లులు సమర్పించినప్పటికీ క్లెయిమ్ కాలానికి సంబంధించి ప్రభుత్వం నుండి కొనసాగింపు ఉత్తర్వులు అవసరమని పేర్కొంటూ ఆ బిల్లులను తిరస్కరించారని గుర్తు చేశారు. సీసీఎల్ఏ, తహసీల్దార్లు ప్రైవేట్‌గా అద్దెకు తీసుకుంటున్న వాహనాల ఖర్చులను క్లెయిమ్ చేసుకునేందుకు కొనసాగింపు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారన్నారు. 2025ఉ26 ఆర్థిక సంవత్సరానికి తహసీల్దార్లకు కేటాయించిన అద్దె వాహనాల ఖర్చులను క్లెయిమ్ చేసుకునేందుకు కొనసాగింపు ఉత్తర్వులు జారీ చేయవలసిందిగా కోరారు. సీపీఎస్ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఫ్యామిలీ పెన్షన్ ఉద్యోగి మరణించిన తేది నుండి మంజూరు చేయాలని కోరారు. ఇదే కాకుండా సీపీఎస్ ఉద్యోగులు చెల్లించే 10% సీపీఎస్ కాంట్రిబూషన్ తో పాటు ప్రభుత్వం చెల్లించే 10% సీపీఎస్ కాంట్రిబూషన్ సకాలంలో చెల్లించాలని, కరువు భత్యం వాయిదాలలో కాకుండా ఏక మొత్తంగా చెల్లించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే 10% సీపీఎస్ కాంట్రిబూషన్‌ను కేంద్ర ప్రభుత్వ గజెట్ నోటిఫికేషన్ ప్రకారం 14% కు పెంచాలని కోరారు.

రాష్ట్రంలో జూనియర్, డిగ్రీ కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న అధ్యాపకుల సర్వీసులను క్రమబద్ధీకరించారని గుర్తు చేశారు. కానీ, నేటికి వారి ప్రొబిషన్ డిక్లరేషన్ చేయకపోగా, ఇంక్రిమెంట్ కూడా ఇవ్వలేదన్నారు. తక్షణమే వీరి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని రకాల సమస్యలను పరిష్కరించేందుకు సీఎస్ సానుకూలంగా స్పందించారని ఈ సందర్భంగా చైర్మన్ లచ్చిరెడ్డి, జేఏసీ నాయకులు ఎస్.రాములు, రమేష్ పాక, దర్శన్‌గౌడ్, రజిని, సమ్మయ్య, తదితరులు తెలిపారు.

# భీమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎస్పీ

**సమయం న్యూస్, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానాన్ని బుధవారం సాయంత్రం జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే, వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వేదాశీర్వచనంతో ఆశీర్వదించారు. అనంతరం ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఎస్పీకి శేషవస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. సమ్మక్కఉసారలమ్మ జాతర సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వేములవాడకు తరలివస్తున్న నేపథ్యంలో, ఎస్పీ మహేష్ బి. గితే ఆలయ ఈవోను అడిగి పరిస్థితిని తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేపడుతున్న భద్రతా, దర్శన ఏర్పాట్లపై వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో డీఈ రఘునందన్, ఏఈవోలు జి. శ్రావణ్ కుమార్, జి. అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.



# రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు స్టోన్ పరిశీలన



**సమయం న్యూస్, వేములవాడ:** వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో భాగంగా నిర్మాణానికి వినియోగించనున్న స్టోన్ నాణ్యతను బుధవారం సివిల్ ఇంజినీర్ ఎంఎస్ శంకర్, స్థపతి పీ. గణేశన్‌తో పాటు కాంట్రాక్టర్ జగన్ మోహన్ రెడ్డి బృందం పరిశీలించింది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఏపీలోని కోటప్పకొండ, బల్లికుర్వ ప్రాంతాలకు వెళ్లి అక్కడి నుంచి తీసుకురానున్న స్టోన్ నమూనాల నాణ్యతను పరిశీలించారు. ఆలయ అభివృద్ధి పనులు అత్యుత్తమ నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలనే లక్ష్యంతో, ఈ స్టోన్ నమూనాలను ఐఐటి చెన్నైకు పంపించి నాణ్యత పరీక్షలు (టెస్టులు) నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా, సంప్రదాయ శిల్పకళా ప్రమాణాలు పాటిస్తూ ఆలయ అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతాయని వారు వెల్లడించారు.

# భీమేశ్వర ఆలయంలో భక్తుల సందడి

### ఒక్కరోజులో 66,967 మంది భక్తుల దర్శనం

**సమయం న్యూస్, వేములవాడ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో బుధవారం ఉదయం నుంచి రాత్రి 9.30 గంటల వరకు భక్తుల రద్దీ కొనసాగింది. ఈ ఒక్కరోజులో మొత్తం 66,967 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అలాగే 6,505 కోడె మొక్కులు భక్తులు సమర్పించినట్లు తెలిపారు. ఈ వివరాలను ఆలయ ఈవో రమాదేవి వెల్లడించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శన ఏర్పాట్లు, క్యూలైన్లు, సిబ్బంది సేవలు సమర్థంగా నిర్వహించినట్లు ఆమె తెలిపారు.






### నో హెల్మెట్ - నో పెట్రోల్

# పకడ్బందీ అమలు

### హెల్మెట్ లేకపోతే పెట్రోల్ పోయవద్దని బంక్ యజమానులకు ఆదేశం

### ప్రాణ నష్టాన్ని తగ్గించడమే లక్ష్యం: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

**సమయం న్యూస్, సిరిసిల్ల:** రోడ్డు ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారుల ప్రాణ నష్టాన్ని తగ్గించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'అరైవ్.. అలైవ్'కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 'నో హెల్మెట్ – నో పెట్రోల్' నిబంధనను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు పెట్రోల్ బంక్ యజమానులు, సిబ్బందితో సమావేశాలు నిర్వహించి, హెల్మెట్ లేకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అలాగే ప్రతి పెట్రోల్ బంక్ వద్ద 'నో హెల్మెట్ ఉ నో పెట్రోల్' ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించారు. వాహనదారులు చేసే చిన్నచిన్న నిర్లక్ష్యాలు పెద్ద రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్నాయని ఎస్పీ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు కుటుంబ భద్రత కోసమే హెల్మెట్ తప్పక ధరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్పీ మహేష్ బి. గితే పిలుపునిచ్చారు.

# బైక్ దొంగకు రెండేళ్ల జైలు శిక్ష

**సమయం న్యూస్, సిరిసిల్ల:** రెండు వేర్వేరు దొంగతనం కేసుల్లో నిందితుడికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.200 జరిమానా విధిస్తూ సిరిసిల్ల ప్రథమ శ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ బుధవారం తీర్పు వెలువరించినట్లు సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ తెలిపారు. వివరాల్లోకి వెళితే.. కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన కొమ్ము మల్లయ్య 2025 జూన్12న ఉదయం సిరిసిల్లకు వచ్చి తన ద్విచక్ర వాహనాన్ని పాత బస్టాండ్‌లోని ప్రవీణ్ ఎలక్ట్రికల్ షాపు ముందు నిలిపి, కరీంనగర్ ఆసుపత్రికి వెళ్లాడు. తిరిగి వచ్చేసరికి వాహనం కనిపించకపోవడంతో సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అప్పటి ఎస్ఐ మురళీధర్ గౌడ్ కేసు నమోదు చేశారు. అదేవిధంగా, రెడ్డివాడకు చెందిన గౌరిశెట్టి శ్రీనివాసన్ అనే వ్యక్తి 2025 ఆగస్టు 12న రాత్రి తన ద్విచక్ర వాహనాన్ని ఇంటి ముందు పార్క్ చేసి వెళ్లాడు. అదే రోజు రాత్రి సుమారు 10 గంటల సమయంలో వాహనం కనిపించకపోవడంతో సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఈ కేసును కూడా అప్పటి ఎస్ఐ మురళీధర్ గౌడ్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా రెండు దొంగతనం కేసుల్లో తంగళ్లపల్లి మండలానికి చెందిన మహమ్మద్ ఇర్ఫాన్ (ఇమ్రాన్) నిందితుడిగా గుర్తించి, అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా, సీఎంఎస్ ఎస్ఐ శ్రావణ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేష్ రెండు కేసుల్లో మొత్తం 10 మంది సాక్షులను కోర్టు ముందు హాజరుపరిచారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెలుమల సందీప్ వాదనలు వినిపించారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్, నిందితుడైన ఇమ్రాన్‌కు రెండు కేసుల్లో కలిపి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.200 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు సిరిసిల్ల పట్టణ సీఐ కృష్ణ తెలిపారు.

### నేడు వేములవాడ ఎక్సైజ్ స్టేషన్‌లో

# వాహనాల వేలం

### వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు వేలంపాట

**సమయం న్యూస్, వేములవాడ:** జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి (డీపీఈవో) ఆదేశాల మేరకు వేములవాడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడి, సీజ్ చేయబడిన వాహనాలకు నేడు(గురువారం) బహిరంగ వేలం నిర్వహించనున్నారు. గురువారం ఉదయం 11:00 గంటలకు వేములవాడ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్వహిస్తారని ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ రావు తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ముందుగా నిబంధనల ప్రకారం వాహన రుసుముపై 50శాతం ఈఎండీ నగదును డిపాజిట్ చేయాల్సి ఉంటుందని చెప్పారు. వేలంపాట ముగిసిన వెంటనే బిడ్డర్లు మిగిలిన మొత్తాన్ని చెల్లించి వాహనాలను తీసుకెళ్లాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ క్యాలెండర్ ఆవిష్కరణ



**సమయం న్యూస్, ఖైరతాబాద్:** జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు మోత రోహిత్ కార్యాలయంలో, జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాటూరి రమేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ గౌస్, భవాని రమేష్, బోయ సాయిలు, బోదాసు నాగార్జున, కణతల బాలస్వామి, ఇతర పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు, జూబ్లీహిల్స్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న వ్యవసాయ పరికరాలను రైతులు పొందాలి

● జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.



**వికారాబాద్, జనవరి 21(సమయం న్యూస్) :** బుధవారం కలెక్టరేట్ ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.వ్యవసాయ పరికరాల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న 43 మంది రైతులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా రొటావేటర్, కల్టివేటర్, తైవాన్ ప్రేయర్లను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ యాంత్రికరణ పథకం ద్వారా రాయితీపై వ్యవసాయ పరికరాలను అందించడం జరుగుతుందని, రైతులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులు వ్యవసాయానికి వాడుకునే పరికరాల కొనుగోలుకు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై వ్యవసాయ పరికరాలతో పాటు పిచికారి యంత్రాలను కూడా అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.అర్హులైన రైతులు వ్యవసాయ పరికరాల నిమిత్తం దరఖాస్తు చేసుకోవాలని అదేవిధంగా చిన్న సన్నకారు రైతులు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం, జిల్లా ఉద్యానవన అధికారి సత్తార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి,అంజయ్య, విజయ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

● నారాయణపేట సీఐ శివశంకర్



**నారాయణపేట, జనవరి,21(సమయం న్యూస్) :** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు, తెలంగాణ పోలీస్ శాఖ చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా నారాయణపేట పట్టణంలోని చిట్టెం నర్సిరెడ్డి మెమోరియల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అదే విధంగా పత్రికా సమావేశం ఏర్పాటు చేసి రోడ్డు భద్రతా నియమాలపై ప్రెస్ మీట్ నిర్వహించామని, ప్రభుత్వ కార్యాలయాల వద్ద రోడ్డు భద్రత నియమాలకు సంబంధించిన వాల్ పోస్టర్లు అతికించి అవగాహన కల్పించామని సిఐ తెలిపారు.ఈ సందర్భంగా నారాయణపేట సీఐ శివశంకర్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు మానవ నిర్లక్ష్యమేనని, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్, సీటుబెల్ట్ ధరించకపోవడం వంటి వాటివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటించినప్పుడే ప్రమాదాలను తగ్గించవచ్చని స్పష్టం చేశారు.అనంతరం 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని పది రోజుల పాటు నిరంతరంగా నిర్వహిస్తూ గ్రామాలు, పట్టణాలు, బ్లాక్ స్పాట్లలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు,యువతే మార్పుకు నాంది పలకాలని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు వెంకటేశ్వర్లు,గాయత్రి, విద్యార్థులు లెక్చరర్స్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాస్ఫూర్తితో క్రమశిక్షణ పెరుగుతోంది

- ఎస్ఐ తేజస్విని



**చేవెళ్ల, జనవరి 21:( సమయం న్యూస్ ) :** క్రీడాస్ఫూర్తితో క్రమశిక్షణ, శారీరక-మానసిక దృఢత్వం పెరుగుతోందని చేవెళ్ల సబ్ ఇన్స్పెక్టర్ తేజస్విని, ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింహారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల మున్సిపల్‌లోని శ్రీ సాయి చైతన్య హై స్కూల్‌లో సం. 2026 క్రీడోత్సవం నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడతాయని, క్రీడల వల్ల ఓటమిని తట్టుకునే ధైర్యం, గెలిచినప్పుడు పొందే ఉత్సాహం సమపాళ్లలో లభిస్తాయని తెలిపారు. నేటి యువత సెల్‌ఫోన్లకు బానిస కాకుండా మైదానంలో ఆడే ఆటలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. క్రమశిక్షణతో కూడిన క్రీడలు భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

● రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని



**ఖమ్మం, జనవరి 21: ( సమయం న్యూస్ ) :** పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద చురుగ్గా ఉండే భద్రత సిబ్బంది నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచార పరిశీలన, కౌంటింగ్ కేంద్రాలు పోలింగ్ కేంద్రాల వద్ద సాధ్యమైన మేర డ్రోన్ వినియోగించాలని సూచించారు. ఎన్నికల విధుల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైయినర్లు జిల్లాకు చేరుకుంటారని, సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఎలక్టోరోల్ కు సంబంధించిన అన్ని ఫిర్యాదుల పరిష్కారం చేయాల న్నారు. పోలింగ్ కేంద్రాలు, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో ఖమ్మం కార్పొరేషన్ మినహా 5 మునిసిపాలిటీలు ఏదులాపురం, వైరా, మధిర, కల్లూరు, సత్తుపల్లి లలో ఎన్నికలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వారీగా ఓటర్ జాబితా ప్రచురణ పూర్తి చేశామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్న వసతుల వివరాలు టి- పోల్ లో నమోదు చేసినట్లు కలెక్టర్ తెలి పారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 5 మునిసిపాలిటీల పరిధిలో 241 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్ల్లు, 55 మంది ఆరచవతీతీచ లు, 55 మంది ఏఆర లు, 291 మంది పీవో లు, 948 ఓపిఓ లను సిద్ధం చేశామన్నారు . 26 మంది జోనల్ అధికారులు, 10 ఎఫ్ఎస్టి, 10 ఎస్ఎస్టి టీములు ఏర్పాటుచేశామన్నారు. 580 బ్యాలెట్ బాక్స్ లు సిద్ధం చేసినట్లు, 25 సెన్సిటివ్, 32 క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేసి, అన్ని చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రతి పోలి కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్, బయట సీసీ కెమెరా ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు.5 పట్టణాలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గుర్తించామని అన్నారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ కొరకు ప్రింటింగ్ ప్రెస్ గుర్తింపు కూడా పూర్తి చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులకు మునిసిపల్ ఎన్నికల సంసిద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు శ్రీనివాస రెడ్డి, సంపత్ కుమార్, నర్సింహ, రామచందర్ రావు, గురులింగం, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ జాబితాల అందుబాటులో పారదర్శకత

● గోప్యతకు సమతుల్యత అవసరం

● ఐఐడీఈఎం--2026లో తెలంగాణ సీఈఓ సుదర్శన్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 21( సమయం న్యూస్) :** ఓటర్ల జాబితా (వోటర్ రిజిస్టర్) ప్రజలకు సులభంగా, భద్రంగా అందుబాటులో ఉండటం ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, ప్రజాభిమానం, విశ్వాసానికి మూలస్తంభమని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఇండియా ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్‌మెంట్ (IICDEM--2026)లో నిర్వహించిన "Ease of Access to the Voter Register" అంశంపై జరిగిన ప్రత్యేక సదస్సులో ఆయన ప్రధాన ప్రసంగం చేశారు. ఓటర్లు, రాజకీయ పార్టీలు, పౌరసమాజ సంస్థలు తమ వ్యక్తిగత వివరాల పరిశీలన, ఎన్నికల ప్రణాళికలు, ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ కోసం ఖచ్చితమైన ఓటర్ డేటాపై ఆధారపడుతున్నాయని తెలిపారు.అయితే సమాచార అందుబాటుతో పాటు వ్యక్తిగత గోప్యత, డేటా భద్రతకు సమాన ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆన్‌లైన్ ఓటర్ లుక్-అప్ సేవలు, నియంత్రిత ప్రవేశ కియోస్కులు, పరిమిత వివరాలతో ఓటర్ జాబితాల ప్రచురణ వంటి విధానాలు భద్రతతో కూడిన, ప్రజలకు అనుకూలమైన మార్గాలుగా పనిచేస్తున్నాయని వివరించారు.సాంకేతికత ఆధారిత సేవల ద్వారా ఓటర్ సేవల్లో మెరుగుదల, ఫిర్యాదుల తగ్గింపు, ఎన్నికల వ్యవస్థపై ప్రజల నమ్మకం పెరగడం సాధ్యమైందని తెలిపారు. సమతుల్యమైన అందుబాటు వ్యవస్థలు ప్రజాస్వామ్య ప్రమాణాలకు అనుగుణంగా పారదర్శకతను పెంచడంతో పాటు పౌరుల సార్థక భాగస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయని అన్నారు.ఈ సదస్సును సి. సుదర్శన్ రెడ్డి స్వయంగా మోడరేట్ చేయగా, సురినామ్, మెక్సికో దేశాల ఎన్నికల ప్రతినిధులు, హైదరాబాద్‌కు చెందిన విద్యావేత్తలు, భారత ఎన్నికల సంఘం ప్రతినిధులు ప్రసంగించారు. అనంతరం చర్చలు, ప్రశ్నోత్తరాల కార్యక్రమం జరిగింది. 70కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొంటున్న IICDEM--2026 సదస్సు, ఎన్నికల నిర్వహణలో అంతర్జాతీయ ఉత్తమ విధానాలు, ఆవిష్కరణలు, సవాళ్లపై గ్లోబల్ స్థాయి చర్చలకు వేదికగా నిలుస్తోంది.


## జాతీయ రోడ్డు భద్రత పై ఆర్ టి ఓ అధికారులు అవగాహన



**సిద్ధిపేట జనవరి21( సమయం న్యూస్). :** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను భాగంగా సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారులు మరియు సిద్దిపేట ట్రాఫిక్ అధికారులు సంయుక్తంగా సిద్దిపేట పాత బస్టాండ్ దగ్గర ఆటో డ్రైవర్స్ , మరియు క్యాబ్ డ్రైవర్స్ కి తమ వాహనంలో ప్రయాణించే ప్రయాణికులతో మరియు తోటి వాహనదారులతో రహదారిపై మెదులుకునే విధానం గూర్చి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అసిస్టెంట్ మోటర్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీకాంత్ రెడ్డి గారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, కచ్చితంగా ప్రతి ఆటో లేదా క్యాబ్ డ్రైవర్ వాహనంకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. క్యాబ్ డ్రైవర్ ముఖ్యంగా రాత్రి ప్రయాణాల్లో జాగ్రత్తగా ఉండాలని అదేపనిగా విశ్రాంతి లేకుండా వాహనం నడపడం వల్ల రహదారి హిప్నాసిస్ (High way hypnosis)కి గురి అయ్యి ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని సమయానుసారం విశ్రాంతి తీసుకుని ప్రయాణించాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరు డ్రైవర్లకి రహదారి భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ట్రాఫిక్ si విజయభాస్కర్ గారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్ గాని క్యాబ్ డ్రైవర్ గాని ఎట్టి పరిస్థితిలో మద్యం సేవించి వాహనం నడపకూడదని పట్టుబడిన సమక్షంలో లైసెన్స్ సస్పెండ్ చేయడంతో పాటు వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ రెడ్డి గారు, ట్రాఫిక్ ఎసచవతీతీచ విజయభాస్కర్, హోంగార్డ్ లు వెంకటేష్ రామేశ్వర్ అష్రాఫ్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## సమసమాజ స్వప్నాన్ని నిజం చేసిన లెనిన్

● సి పి ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా



**ఖమ్మం , జనవరి 21: ( సమయం న్యూస్ ) :** మార్క్స్ ఎంగిల్స్ కలలు కన్న సమసమాజ స్వప్నాన్ని నిజం చేసిన మహోన్నతుడు విఐ లెనిన్ అని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. రష్యా కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలోనూ లెనిన్ నిర్వహించిన పాత్ర అమోఘమని ఆయన తెలిపారు. -విఐ లెనిన్ 103వ వర్ధంతి సందర్భంగా సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గం ఘనంగా నివాళులర్పించింది. లెనిన్ చిత్ర పటానికి డి. రాజా, -అమర్జిత్ కౌర్ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని -అభివృద్ధి చేసిన లెనిన్ సామ్రాజ్యవాదాన్ని గురించి గొప్పగా విశ్లేషించారన్నారు. పెట్టుబడిదారి సమాజం యొక్క అత్యున్నత దశ సామ్రాజ్యవాదమని లెనిన్ ఉద్భోదించారని రాజా తెలిపారు. లెనిన్ రష్యాలో సైద్ధాంతిక రాజకీయ విషయాలపై దృష్టి సారించారన్నారు. సోషలిస్ట్ సమాజ స్థాపన ద్వారా ఈ ప్రపంచానికి ఒక ఆదర్శవంతమైన, అసమానతలు లేని సమాజాన్ని చూపించారని ఆయన తెలిపారు. పెట్టుబడిదారి సమాజం ప్రస్తుతం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని ఈ క్రమంలోనే ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు శక్తులు పురోగమిస్తున్నాయన్నారు. పలు దేశాలలో ప్రజాస్వామిక పద్దతుల్లో కమ్యూనిస్టులు అధికారంలోకి రావడం ఇందుకు నిదర్శనమన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న పలు సమస్యలకు పరిష్కారం మార్క్సిజమేనని ఆయన స్పష్టం చేశారు. మార్క్సిజానికి మించిన ప్రత్యామ్నాయం - మరొకటి లేదని రాజా తేల్చి చెప్పారు. ట్రంప్ ప్రపంచ నియంతగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారని రాజా తెలిపారు. అంతర్జాతీయ గుత్తాధిపత్యం కోసం ఆయన ప్రత్నిస్తున్నారని ఆయన తెలిపారు. లెనిన్ ఆశయ సాధనకు కృషి చేయడం ఆయన ఆశించిన సమసమాజ -నిర్మాణానికి పాటుపడటమే మనం ఆయనకు ఇచ్చే సరైన నివాళి అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జాతీయ కార్యదర్శులు అమర్జిత్ కౌర్, రామకృష్ణ పాండా, గిరీష్ శర్మ, కె. ప్రకాష్బాబు, పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, పల్లవ్సస్గుప్తా, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన బిల్లు రైతుల పాలిట మరణ శాసనం

## ఏఐకెఎస్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు రాజు క్షీర్ సాగర్, రావుల వెంకయ్య

**ఖమ్మం , జనవరి: ( సమయం న్యూస్ ) :** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన విత్తన బిల్లు 2025 రైతుల పాలిట మరణ శాసనమని అఖిల భారత కిసాన్ సభజాతీయ అధ్యక్ష, కార్యదర్శులు రాజు క్షీర్సాగర్, రావుల వెంకయ్య లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం రైతాంగ విధానాలను అవలంభిస్తుందని ఈ క్రమంలో వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ శక్తులు ఆక్రమిస్తున్నాయని వారు తెలిపారు. బుధవారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రావుల వెంకయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ఉండే విత్తన బిల్లును, విద్యుత్ బిల్లును తీసుకు వచ్చిందని వీటిని ఏఐకెఎస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అదే సమయంలో ఇండో యుఎస్ వాణిజ్య ఒప్పందాలను సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. భారతదేశం వ్యవసాయ దిగుమతులను పెంచడంతో వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రావుల వెంకయ్య తెలిపారు. గతంలో విదేశీ వ్యవసాయ దిగుమతులు కేవలం రూ.70వేల కోట్లు ఉంటే ఇప్పుడు రూ. 3లక్షల కోట్లకు పెరిగాయని వెంకయ్య తెలిపారు. విదేశీ దిగుమతుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర రావడం లేదని -ఆయన తెలిపారు. కనీస మద్దతు ధర కోసం పోరాడుతున్నా మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని స్వామినాథన్ చెప్పినట్లుగా సి2ప్లస్ 50 శాతాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అయినా ఈ ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు.




జాతీయ అధ్యక్షులు రాజు క్షీర్సాగర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ -వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని దీనిని నిరసిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిం దని ఆయన తెలిపారు. -జనవరి మూడు, నాలుగు తేదీలలో నాగపూర్లో జరిగిన జాతీయ సమితి సమావేశాల్లో రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పరిరక్షణకు బహు ముఖ ఆందోళనలు చేయాలని నిర్ణయించినట్లు క్షీర్సాగర్ తెలిపారు. మోన్స్ శాంటో, బోల్ గార్డ్ తదితర విత్తన సంస్థలు - రైతులను మోసం చేస్తున్నాయని అయినా మోడీ ప్రభుత్వం విత్తన సంస్థలకు మద్దతుగా నిలుస్తుందన్నారు. సిసిఐ, నాఫెడ్ లాంటి సంస్థలను -రంగంలోకి దింపి వ్యవసాయ ఉత్పత్తులను కొనుగోలు చేయాలన్నారు. రైతు రుణ విముక్తి చట్టం తీసుకు రావాలని డిమాండ్ చేస్తున్నామని -తెలిపారు. ఆరావళి పర్వతాలను కార్పొరేట్ శక్తులకు అప్పగించడాన్ని నిరసిస్తున్నామన్నారు. ఫిబ్రవరి, మార్చి మాసాల్లో జరిగే రైతాంగ ఉద్యమాలను చేపట్టనున్నామని ఆయన తెలిపారు. నాలుగు లేబర్కోడ్స్కు వ్యతిరేకంగా జరిగే బంద్కు ఏఐకెఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందన్నారు. ఈ మీడియా సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దొండపాటి రమేష్, కొండపర్తి గోవిందరావు, సీనియర్ నాయకులు అడపా రామకోటయ్య, రైతు సంఘం బాధ్యులు మిడికంటి వెంకటరెడ్డి, కూచిపూడి రవి, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనకు పేట ఉపాధ్యాయులు.

● నూతన ఆవిష్కరణలు పరిశీలించిన ఉపాధ్యాయులు

**నారాయణపేట, జనవరి,21(సమయం న్యూస్) :** విషయ పరిజ్ఞానం విస్తృత పర్చుకోవడం తో పాటు విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణ ఆలోచనలు పెంపోశీదించే నిమిత్తం నారాయణ పేట జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు ఆదేశాల మేరకు ఎంపిక చేసిన ఉపాధ్యాయ బృందం బుధవారం సంగారెడ్డి లో జరిగిన దక్షిణ భారతదేశ వైజ్ఞానిక ప్రదర్శనను సందర్శించారు. జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో. ఈ మేరకు సంగారెడ్డి జిల్లా కొల్లూర్ లోగల గాడియం పాఠశాలలో జరుగుతున్న వైజ్ఞానిక ప్రదర్శన ను వారు తిలకించారు.జీవశాస్ర విభాగంనుండి ఉపాధ్యాయులు వార్ల మల్లేశం, సంతోష్, అనిల్ నాయక్, భౌతిక శాస్త్ర విభాగం నుండి రామ్మోహన్, తిరుపతి నాయక్, సంజీవరెడ్డి,గణిత శాస్త్ర విభాగం నుండి భాను, ఫజుల్ రెహమాన్ విజయ్ ఈ బృదం లో ఉన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కేరళ, తమిళనాడు,పుదుచ్చేరి, కర్ణాటక, తో కలిపి మొత్తం ఆరు రాష్ట్రాల నుండి ఎంపికైన 210 నూతన ఆవిష్కరణలను వారు ఈ సందర్భంగా తిలకించారు. వివిధ



స్వచ్ఛంద సంస్థలు ఏర్పాటు చేసిన మరో 40 స్టాల్స్ లో ఏర్పాటుచేసిన పలు అంశాలను పరిశీలించారు. తరగతి గది బోధనా అభ్యసన కృత్యల అమలులో ఇక్కడి అంశాలు తమకు తోడపడ్డాయని ఉపాధ్యాయులు తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

● అధికారులు సమన్వయము తో పని చేయాలి
● జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగాం జనవరి21( సమయం న్యూస్). :** ఈ నెల 26 న గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని... అందుకు సంబందించిన ఏర్పాట్లు ఘనం గా చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారుగణ తంత్ర దినోత్సవ ఏర్పాట్ల నిర్వహణ మీద అన్ని శాఖల అధికారులతో... అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ తో కలిసి రిజ్వాన్ బాషా షేక్ బుధవారం కలెక్టరెట్ లోని కాన్ఫెరెన్స్ హాల్ లో రివ్యూ చేసారుఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని.... వేడుకలు జరిగే ధర్మకంచ లోని మినిస్టేడియం లో ఆర్ అండ్ బి అధికారులు తగు ఏర్పాట్లు చేయాలన్నారుఅభివృద్ధి సంక్షేమ పథకాల అమలుకు సంబందించిన వివరాలను ప్రసంగం రూపంలో రూపొందించాలన్నారుదేశభక్తి పాటల మీద... ఆకట్టుకునే విధంగా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారువేడుకలకు హాజరయ్యే అతిథులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు సిబ్బంది అందరికీ ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ అరేంజ్మెంట్స్, సౌండ్ సిస్టం, షామియానాలు, త్రాగునీరు,స్నాక్స్ అందించాలని, వేడుకలు జరిగే ప్రాంతంలో పోలీస్ సిబ్బంది భద్రత, ఫైర్ విభాగం, అధికారులు సంబంధిత సౌకర్యాలు కల్పించాలని సూచించారువివిధ శాఖలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అవార్డు కోసం ప్రతిపాదనలు పంపాలని తెలిపారుజిల్లాలోనీ అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రోటోకాల్ ప్రకారం గణతంత్ర దినోత్సవ



వేడుకలు నిర్వహించాలని తెలిపారుఅనంతరం....ఈ నెల 28 వ తేదీ నుండి 31 వరకు ములుగు జిల్లా లో జరిగే మేడారం జాతర కి సంబందించిన పోస్టర్ ని కలెక్టర్, అదనపు కలెక్టర్, డీసీపీ, ఆవిష్కరించారుఆ తరవాత రోడ్ భద్రత, డ్రగ్స్ నిరోధకం మీద సమీక్ష సమావేశం జరగిన సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ.....మాదక ద్రవ్యాలను నిరోధించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పేర్కొన్నారు గ్రామ, మండల, జిల్లా స్థాయి నుండి డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాల పైన అధికారులతో, ప్రజాప్రతినిధులతో వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు, యువత కి అవగాహన కల్పంచాలన్నారునిరంతరం తనిఖీ లు చేస్తు... మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారుమాదకద్రవ్యాల నిరోధకం కేవలం ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక సామాజిక కర్తవ్యంగా గుర్తిస్తూ మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారం సంబంధిత అధికారులకు తెలియజేస్తే రివార్డు అందిస్తామన్నారురోడ్ భద్రత నియమాలు, ప్రమాదలను అరికట్టడం అంశం మీద కలెక్టర్ మాట్లాడుతూ....రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే... నియమాలను, జాగ్రత్తలను అందరూ పాటించాలాన్నారు ఇందులో హెల్మెట్/సీట్ బెల్ట్ ధరించడం, వేగ పరిమితి పాటించడం, మద్యం సేవించి నడపకపోవడం, ఫోన్ వాడకుండా ఉండటం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం వంటి వాటిని...డ్రైవర్లు, ప్రయాణీకులు, పాదచారులందరి బాధ్యత అని.... దీని ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చన్నారు1033 ఎమర్జెన్సీ, ప్రమాద హెచ్చరిక బోర్డు లు పెట్టాలని, నిరంతరం పెట్రోలింగ్ చేయాలనీ, చీఏ మీద లైటింగ్ ఇంకా ఇంప్రూవ్ అవ్వాలన్నారు ఈ కార్యక్రమం లో ఆర్డివో గోపి రాం, జడ్పీ సీఈఓ మాధురి షా, అన్ని శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు

# అక్రమంగా ఉంచిన 4 ట్రాక్టర్ల ఇసుక డంపు ను స్వాధీనం చేసిన పోలీసులు

## పెద్దముల్ ఎస్సై పి.శంకర్ అదేశాలమేరకు

**పెద్దముల్ మండలం, జనవరి,21(సమయం న్యూస్)**

తాండూర్ నియోజకవర్గంలోని పెద్దేముల్ ఎస్సై పి.శంకర్ ఆదేశానుసారం కానిస్టేబుల్స్ రవీందర్ రెడ్డి మరియు జగన్నాథ్ లు పెట్రోల్లింగ్ విధులలో భాగంగా రుక్మపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిల్వ ఉంచిన 4 ట్రాక్టర్ ల ఇసుక డంప్ ను స్వాధీనం చేసుకొని పెద్దేముల్



మండల తహేసిల్దార్ కు అప్పగించినట్లు ఎస్సై పి.శంకర్ తెలిపారు. ఎవరైనా అక్రమంగా ఇసుకు ట్రాక్టర్లు నడిపిన మరియు అక్రమంగా ఇసుకు డంపింగ్లు నిల్వ ఉంచిన కఠిన కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు

# క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్



**నారాయణపేట, జనవరి,21(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం 2026 సంవత్సర క్యాలెండర్ ను బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి మొగులప్పతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆ సంఘం నారాయణపేట జిల్లా అధ్యక్షులు శ్రీ.నార్యా నాయక్, ప్రధాన కార్యదర్శి జి. రామకృష్ణారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు కొండన్న, కోశాధికారి చైతన్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

# శాస్త్రీయంగా జంతుగణన

● జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

**మెదక్ జనవరి21( సమయం న్యూస్).:** నాలుగు ఏళ్లకు ఒకసారి జరిగే ఆల్ ఇండియా టైగర్ ఎస్టి మేషన్ మెదక్ జిల్లా వ్యాప్తంగా అటవీ ప్రాంతాల్లో ముమ్మరంగా కొనసాగుతుంది.ఈ సందర్భంగా మెదక్ అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అటవీశాఖ అధికారి జోజీ తో కలిసి ఉదయం పోచారం అభయాఅరణ్యం కింద ఉన్న బూరుగుపల్లి అటవీ ప్రాంతంలో శాస్త్రీయ పద్ధతిలో జరుగుతున్న జంతు గణన ను పరిశీలించారు.మూడు రోజులపాటు మాంసాహార జంతువుల గణన తదనంతరం మరో మూడు రోజులపాటు శాకాహార జంతువుల గణన ఉంటుందని అదనపు కలెక్టర్ మేంచు నగేష్ తెలిపారు. జిల్లా అటవీశాఖ అధికారి జో జీ మాట్లాడుతూ..మెదక్ జిల్లాలో ఆరు రేంజ్ లు, 98 బిట్ ల లో మాంసాహార జంతు గణన కొనసాగుతుందన్నారు.. చిరుత పులులు ఎలుగుబంటి, నిల్ గాయి, కొండ గొర్రె తదితర జంతువుల పాదముద్రలను విసర్జి తలు, జంతువుల వెంట్రుకలు,గోళ్ళు, తదితరాలను ఏం స్ట్రిప్ట్ యాప్ లో నమోదు చేస్తున్నారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ ఓ రామచంద్ర రాజు, మెదక్ తహసిల్దార్ లక్ష్మణ్ బాబు, ఆర్ ఐ లక్ష్మణ్, డి టి చరణ్, ఎఫ్ ఆర్ ఓ మనోజ్ కుమార్ , డి ఆర్ ఓ వేణు ,ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారత గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించాలి,

● జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,



**మహబూబాబాద్ జనవరి21( సమయం న్యూస్) :** భారత గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత అధికారులకు సూచించారు, బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో కలిసి ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు, భారత గణతంత్ర దినోత్సవం నిర్వహణ సందర్భంగా జిల్లాలో అన్ని విభాగాలు సమన్వయంతో కలిసి పనిచేయాలని, ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు అందుతున్న వివరాలపై జిల్లా సమగ్ర నివేదిక ప్రసంగం రూపంలో రూపొందించాలని,వేడుకలకు హాజరయ్యే స్వాతంత్ర సమరయోధులు,అతిథులు, ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖుల విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు సిబ్బంది అందరికీ ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ అరేంజ్మెంట్స్, సౌండ్ సిస్టం, షామియానాలు, త్రాగునీరు స్నాక్స్ అందించాలని, వేడుకలు జరిగే ప్రాంతంలో పోలీస్ సిబ్బంది భద్రత, ఫైర్ విభాగం, రోడ్లు భవనాల శాఖ అధికారులు సంబంధిత సౌకర్యాలు కల్పించాలని సూచించారు,వివిధ శాఖలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అవార్డు కోసం ప్రతిపాదనలు పంపాలని తెలిపారు, జిల్లాలోనీ అన్ని మున్సిపల్ పరిధిలలో గ్రామపంచాయతీ, వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో ప్రోటోకాల్ ప్రకారం గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించాలని తెలిపారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారినీ కృష్ణవేణి, డి.ఎస్.పి తిరుపతిరావు,అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు రాజేష్, తదితరులు పాల్గొన్నారు,

# కర్రెగుట్టల్లో సీఆర్పీఎఫ్ బేస్ క్యాంప్ ప్రారంభం




**తెలంగాణ :** మావోయిస్టులకు కంచుకోటగా మారిన కర్రె గుట్టలను భద్రతాబలగాలు స్వాధీనం చేసుకున్నాయి. వాజేడు మండలం మురుమూరు గ్రామం నుంచి సుమారు 15 కిలోమీటర్ల గుట్టలు, లోయలను చదును చేస్తూ కర్రెగుట్టల్లోని పామునూర్ గ్రామం వద్దకు రహదారి నిర్మించారు. గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన సీఆర్పీఎఫ్ బేస్ క్యాంప్‌ను సౌత్ సెక్టార్ ఐజీ విక్రమ్ ప్రారంభించారు. కర్రెగుట్టలో బేస్‌క్యాంప్‌ను ఏర్పాటు చేయడం దేశ చరిత్రలోనే చారిత్రాత్మక ఘట్టమని, తెలంగాణ -- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని కర్రెగుట్టలపై ఏర్పాటు చేసిన మొదటి బేస్ క్యాంపు ఇదేనని ఐజీ విక్రమ్ తెలిపారు.

## కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత హరీశ్ రావు**

**హైదరాబాద్ జనవరి21( సమయం న్యూస్) :** అలంపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు విజయుడు పై కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి దుర్భాషలాడుతూ చేయి చేసుకోవడం అత్యంత దారుణం, అప్రజాస్వామికం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉప నేత హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు.ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధిపై దాడి చేయడం అంటే ప్రజల తీర్పుపైనే దాడి చేయడమని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవించాల్సిన బాధ్యత ఉన్న ప్రజాప్రతినిధులు ఈ విధంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని పేర్కొన్నారు.ప్రతిపక్ష ఎమ్మెల్యేను బెదిరించడం, దాడి చేయడమేనా కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన అని హరీశ్ రావు ప్రశ్నించారు. ఈ ఘటన బీఆర్ఎస్ పార్టీని తీవ్రంగా కలచివేసిందని, ఇలాంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు.కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తక్షణమే ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆయనపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## మాసోత్సవాలలో భాగంగా ప్రజలకు భద్రతపై అవగాహన

**● ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాలి-దౌల్తాబాద్ ఎస్సై బి.రాజ్ కుమార్**



**దౌల్తాబాద్ మండలం, జనవరి,21(సమయం న్యూస్) :** జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాలు లో భాగంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల ప్రజలకి పోలీసు శాఖ తరపున రోడ్డు భద్రత కు సంబంధించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా అరైవ్ ఎలైవు ఆరవ రోజు ప్రోగ్రాంను ఉద్దేశించి దౌల్తాబాద్ ఎస్సై బి రాజ్ కుమార్ ప్రజలకు రోడ్డు భద్రత కు సంబంధించిన విషయాల గురించి తమ పోలీస్ సిబ్బంది తో కలిసి తెలియజేయడం జరిగింది.రోడ్డుపై వెళ్లేటప్పుడు ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని వాహనానికి సంబంధించిన పత్రాలను వెంటే ఉంచుకోవాలని మద్యం సేవించి వాహనాన్ని నడపరాదని 18 సంవత్సరాలు నిండనిదే వాహనాలు ఇవ్వకూడదని త్రిబుల్ రైడింగ్ చేయకూడదని రాంగ్ రూట్లో వెళ్లకూడదని రోడ్డు భద్రత కు సంబంధించి అందరూ పాటించాల్సిన విషయాల గురించి వివరించడం జరిగింది.

## బిక్షపతి కుటుంబానికి ఉపాధ్యాయుల ఆర్థిక భరోసా



**షాబాద్, జనవరి 21 (సమయం న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలంలోని తాళ్లపల్లి పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ (పీడీ)గా విధులు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన బిక్షపతి కుటుంబానికి మండల ఉపాధ్యాయులు అండగా నిలిచారు. పీఆర్టీయు టీఎస్ షాబాద్ మండల శాఖ పిలుపు మేరకు స్పందించిన మండల ఉపాధ్యాయులు తమ వంతు సహాయంగా రూ. 75,000 నగదును సేకరించి భిక్షపతి కుటుంబ సభ్యులకు అందజేశారు. అదేవిధంగా, బిక్షపతితో కలిసి పనిచేసిన తాళ్లపల్లి పాఠశాల ఉపాధ్యాయ బృందం తమ సహచరుడిపై ఉన్న గౌరవంతో ప్రత్యేకంగా రూ. 30,000 ఆర్థిక సాయాన్ని ప్రకటించి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా షాబాద్ మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. బిక్షపతి మరణం తీరని లోటని, ఆయన కుటుంబానికి ఉపాధ్యాయులందరూ అండగా ఉండటం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు మండల అధ్యక్షులు డేవిడ్ రెడ్డి, అంజయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి సుశీల, ఉపాధ్యాయులు నాగిరెడ్డి, అంజయ్య, సంగమేశ్వర్ రెడ్డి, ఖాజాపాష తదితరులు పాల్గొని బిక్షపతి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## వేగంకన్న ప్రాణం మిన్న

**- భూపాల్ శ్రీధర్ చేవెళ్ల సీఐ**




**చేవెళ్ల, జనవరి 21:(సమయం న్యూస్):** వేగంకన్న ప్రాణం మిన్న అని చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా 'అరైవ్ అలైవ్' ప్రోగ్రామ్ బుధవారం చేవెళ్ల పట్టణంలో నిర్వహించారు. వాహనదారుల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా చేవెళ్ల కోర్టు ప్రాంగణం, ప్రభుత్వ ఆసుపత్రి, ఎమ్మార్వో కార్యాలయ పరిసరాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించి వాహనాలు నడుపుతున్న వారికి అధికారులు పూలు, పెన్నులు అందజేసి అభినందనలు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇదే విధంగా క్రమశిక్షణతో వాహనాలు నడపాలని కోరారు. అనంతరం జరిగిన అవగాహన సదస్సులో చేవెళ్ల కోర్ట్ సివిల్ జడ్జి ఉపాధ్యాయ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను ప్రాణ రక్షణ కవచాలుగా భావించాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ లేకపోవడం వల్ల చిన్న ప్రమాదాలు కూడా ప్రాణాంతకంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ.. లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఎమ్మార్వో కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మార్వో కృష్ణయ్య పాల్గొని, ప్రభుత్వ నిబంధనల పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, స్థానిక వాహనదారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలల్లో ఎంతో మంది యువత కోల్పోతున్నాం

**● వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్**



**హన్మకొండ జనవరి 21(సమయం న్యూస్).:** నిర్లక్ష్యంగా కారణం గా జరిగే రోడ్డు ప్రమాదాల్లో ఎంతో భవిష్యత్తు వున్న యువతను కోల్పోతున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. రహదారి ప్రమాదాల నివారణకై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్ / ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా వరంగల్ ట్రాఫిక్ విభాగం ఆధ్వర్యంలో భీమారంలోని స్కిల్ స్టోక్ పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు వర్ధన్నపేట శాసనసభ్యుడు కె.ఆర్. నాగరాజు ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో సీపీ వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దేశంలో జరిగే హత్యలతో పోలిస్తే రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య అధికమని.గత ఏడాది తెలంగాణలో 7,500 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించారని,వాహనదారుడు నిర్లక్ష్యంగా వాహనం నడపడం ద్వారా తనతో పాటు ఇతరులలు కూడా మృత్యువాత పడుతున్నారని. ఇటీవల కాలంలో మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా జరిగిన రోడ్డు ప్రమాదాల సంఖ్య అధికమని. ఈ ప్రమాదాల తగ్గించాలంటే ప్రతి వాహనాలు నాడు క్రమశిక్షణతో వాహనం నడపాలని, ముఖ్యంగా ట్రాఫిక్ రూల్స్ ను అనుసరిస్తూ వాహనం నడపడం ద్వారా, తమ గమ్య స్థానాలకు క్షేమంగా చేరుకుంటారని.ట్రాఫిక్ రూల్స్ అతిక్రమిస్తే వాహనం ఎవరు నడిపిన, చివరికి పోలీసులైన చర్యలు తప్పవని,ప్రతి వాహ దారుడు తన కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని నిర్లక్ష్యంగా వాహనం నడపోద్దని, అదేవిధంగా మీడియా ప్రతినిధులు సైతం తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అలాగే ద్విచక్ర వాహనం నాటి ఒక్కరు హెల్మెట్ ధరించాల్సి ఉంటుందని. జీవితం చాలా విలువైందని, పోలీస్ కమిషనర్ వాహనదారులకు సూచించారు. వర్ధన్నపేట శాసనసభ సభ్యులు కె. ఆర్ నాగరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలను చేపట్టడం జరుగుతొందని, ఇందులో భాగంగానే రహదారి ప్రమాదాల నివారణకై ఆరైవ్, ఆలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడబడుతోందని. ముఖ్యంగా తమ తల్లిదండ్రులు ట్రాఫిక్ నిబంధనకు పాటించాల్సిందిగా పిల్లలు తల్లిదండ్రులకు కోరాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం మత్తుపదార్థాలపై కూడా కఠినంగా అంచివేత ధోరణి ప్రదర్శిస్తుందని, దయచేసి యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని శాసనసభ్యులు తెలియజేశారు.

ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో రూపొందించిన ఆరైవ్-ఆలైవ్ ప్రచార పోస్టర్లను అధికారులు ఆవిష్కరించి, రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం తమ వంతు సహకారాన్ని అందిస్తామంటూ విద్యార్థులతో ట్రాఫిక్ పోలీస్ అధికారులు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ దారా కవిత, ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీ సత్యనారాయణ, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, సుజాత, వెంకన్న, శ్రీనివాస్, కేయుసి ఇన్స్ స్పెక్టర్ రవి కుమార్,స్కిల్ స్టోక్ పాఠశాల డైరెక్టర్ అనుప్ తో పాటు ఇతర పోలీస్ అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ 12వ వార్డు అభ్యర్థి బండ్లస్వామి ని గెలిపించండి

**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ 5 వార్డుల్లో పోటీ**




**సమయం న్యూస్ గజ్వేల్ జనవరి 21 :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 2026 ఎన్నికల్లో సిపిఎం పార్టీ ఐదు వార్డులో పోటీ చేస్తుందని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య తెలిపారు మొదటి దఫాగా12వ వార్డు అభ్యర్థిగా బండ్ల స్వామిని ప్రకటించడం జరిగింది సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ గా ఇళ్ల స్థలాలు,సిసి రోడ్లు, మున్సిపల్ అనేక రకాల సమస్యలపై ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు, కార్మికులు, రైతులు,ఉద్యోగుల, మహిళల,సమస్యలపై పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు మల్లన్న సాగర్ భూసేకరణ సమయంలో సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి 15 రోజులపాటు గ్రామాలలో పర్యటించి ప్రజలను చైతన్యం చేశారని అన్నారు 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని, నష్టపరిహారం పెంచాలని ఆందోళన చేయడం జరిగిందని అన్నారు. సిపిఎం పార్టీ నాయకులు గ్రామాల ప్రజల కోసం 14 రోజులపాటు జైలు శిక్ష అనుభవించడం జరిగిందని అన్నారు పంపు గ్రామాల ప్రజలందరికీ ప్యాకేజీలు ఇవ్వాలని, ఉపాధి కల్పించాలని, ఇల్లు, ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయాలని అనేక దఫాలుగా ఉద్యమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు ప్రజల తరపున పోరాడే సిపిఎం పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. బండ్ల స్వామి కార్మికునిగా ఉద్యోగం నిర్వహించుకుంటూ ప్రజల కోసం గత 25 సంవత్సరాలుగా పేదలు, రైతుల పక్షాన పోరాటం నిర్వహించడం జరుగుతుందని 12వ వార్డులో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రంగారెడ్డి, హమ్మద్ బాయ్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**-- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం జనవరి21( సమయ్దం న్యూస్) :** జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు . బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో విస్తృతంగా చర్చించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇంగ్లిష్ ఫైనల్ ప్రాక్టికల్ పరీక్షలు జనరల్ మరియు వొకేషనల్ కోర్సుల ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు జనవరి 21, 2026న (9,278 మంది), సెకండ్ ఇయర్ విద్యార్థులకు జనవరి 22, 2026న (9,413 మంది) నిర్వహించినట్లు తెలిపారు. అదేవిధంగా, ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ పరీక్షలు జనవరి 23, 2026న, ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షలు జనవరి 24, 2026న నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఇందులో భాగంగా, ఇంటర్మీడియట్ జనరల్ మరియు వొకేషనల్ కోర్సుల ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుంచి ఫిబ్రవరి 20, 2026 వరకు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు, అలాగే మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు రెండు సెషన్లలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ థియరీ పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18, 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 37 థియరీ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఫస్ట్ ఇయర్‌కు 9,278 మంది, సెకండ్ ఇయ-ర్‌కు 9,407 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 550 మంది ఇన్విజిలేటర్లు, 37 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 14 మంది అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, సిట్టింగ్ స్క్వాడ్‌లు నియమించనున్నట్లు తెలిపారు. ప్రశ్నాపత్రాలు, జవాబు పత్రాల భద్రతకు పోలీస్ శాఖ సహకారంతో కట్టుదిట్టమైన చర్యలు చెపట్టాలి అని అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్ సరఫరా, ఫర్నిచర్, శుభ్రత, వైద్య సదుపాయాలు తదితర అన్ని మౌలిక వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులు తమ హాల్ టికెట్లను ముందుగానే సిద్ధం చేసుకుని, నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు.అదేవిధంగా, పరీక్షలు నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా విద్యాశాఖ, పోలీస్ శాఖ, రెవెన్యూ తదితర అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరావు, టేకులపల్లి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సులోచన రాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ అరవింద్ బాబు, డిప్యూటీ డిఎంహెచ్వో ప్రసాద్, పోలీస్ శాఖ అధికారులు, విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికుల భద్రతే ఆర్టీసీ లక్ష్యం

**-ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీలత**




**తాండూర్ మున్సిపల్, జనవరి,21(సమయం న్యూస్)**

ప్రయాణికుల భద్రత, సురక్షిత ప్రయాణానికి ఆర్టిసి అధికారులు సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారని ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీలత పేర్కొన్నారు.భద్రత మాస ఉత్సవాల సందర్భంగా తాండూరు డిపోలో సమావేశం నిర్వహించారు. ప్రతిరోజు లక్షల కిలోమీటర్లు ప్రయాణం చేసి సమయానుకూలంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరు-స్తున్నట్లు తెలిపారు. డ్రైవర్లకు కండక్టర్లకు రక్షణ సంబంధించి ప్రతిరోజు ఉదయం అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. డిపోల్లో విధులకు వెళ్లే ముందు డ్రైవర్లకు డ్రంక్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుంద న్నారు. తాండూరు డిఎస్పి యాదయ్య మాట్లాడుతూ... వాహనం నడిపే ముందు అందరూ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరగవని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపడం, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలుపుదల చేయడంతో ఇతర ప్రయాణికులకు ఇబ్బందులతో పాటు ప్రమాదాల ఆస్కారం ఉంటుందన్నారు.సమావేశంలో పరిగి , తాండూరు, వికారాబాద్ డిపోలకు చెందిన ప్రమాద రహిత, ఉత్తమ బస్సు డ్రైవర్లకు శాలువా,నగదు తో సన్మానించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ ఎం సరస్వతి, ఏ ఎం వి ఐ అరుణ్ కుమార్ , తాండూరు డిఎస్పి యాదయ్య, తాండూర్ డిపో మేనేజర్ సురేష్ కుమార్, పరిగి డిపో మేనేజర్ కృష్ణమూర్తి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యం.
- వాహనాలు నడిపే సమయంలో తొందరపాటు పనికిరాదు.
- మద్యం సేవించి వివాహనాలు నడపరాదు.
- మితిమీరు నవేగంతో వాహనాలు నడపరాదు.




**నారాయణపేట, జనవరి,21(సమయం న్యూస్) :** రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే ముఖ్య లక్ష్యంతో రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా 'Arrive Alive' కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అందులో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి-చాతీ'Arrive Alive' కార్యక్రమంలో భాగంగా 10 రోజులపాటు విస్తృతంగా వివిధ రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అవి గ్రామస్థాయిలో ప్రజలకు, ప్రభుత్వ ఉద్యోగులకు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు క్విజ్ పోటీలు, బ్లాక్ స్పాట్స్ వద్ద రోడ్డు ప్రమాద బాధితులు, వారి కుటుంబాలతో అవగాహన, పట్టణాలలో, కాలనీలలో, చీ+రాం తో పెద్ద మొత్తం లో అవగాహన కల్పించడం జరుగుతుంది అని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక సెల్ నెంబర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని త్వరలో విడుదల చేస్తామని ఎస్పీ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలు మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, హెల్మెట్ మరియు సీటుబెల్ట్ ధరించకపోవడం, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడమేనని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటించినప్పుడే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు, యువత రోడ్డు భద్రతపై అవగాహన పెంచుకొని బాధ్యతాయుత పౌరులుగా మెలగాలని సూచించారు. జిల్లాలో నేషనల్ హైవే 81 కిలోమీటర్లు ఉన్నాయని, స్టేట్ హైవే 38 కిలోమీటర్లు ఉన్నాయని, ఇతర రహదారులు 411 కిలోమీటర్లు ఉన్నాయని అందులో జిల్లా వ్యాప్తంగా 04 బ్లాక్ స్పాట్లను గుర్తించడం జరిగిందని అవి 1)పెద్ద చింతకుంట గ్రామ శివారులో,2) దండు ఎక్స్ రోడ్ వద్ద, 3) నాచారం శివారులో,04) ధన్వాడ మండల శివారులో గుర్తించి అక్కడ ప్రత్యేక బ్యారికెట్స్, సైన్ బోర్డ్స్, స్పీడ్ బ్రేకర్లు తదితర ప్రత్యేక చర్యలు చేపట్టి సంబంధిత అధికారులతో కలిసి రోడ్డు ప్రమాదాలు నివారణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు 2024 లో 106 మంది చనిపోగా, 2025 లో 99 మంది చనిపోయారు. క్రమంగా రోడ్డు ప్రమాదాలు నివారించడం జరుగుతుందని ఈ సంవత్సరం ఇంకా తగ్గించడం కోసం ప్రజలు 'Arrive Alive కార్యక్రమం ద్వారా మరియు ఏడాది పొడవును ప్రజలకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు మరింత ముమ్మరం చేస్తామని తెలిపారు. పోలీసులతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు, వాహనదారులు, ప్రజలు సమన్వయంతో పనిచేస్తేనే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించవచ్చని అన్నారు. ఈ ప్రెస్ మీట్‌లో అదనపు ఎస్పీ ఎండి రియాజ్ హుల్ హక్, డీఎస్పీ నల్లపు లింగయ్య,ఎస్ బి ఎస్సై నరేష్ మరియు మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన సదస్సు

- టిజిపిడబ్ల్యుం & బిఆర్‌టియు

**మల్కాజ్‌గిరి సమయం న్యూస్ జనవరి 21 :** గిగ్ మరియు ప్లాట్‌ఫామ్ వర్కర్ల ఆధ్వర్యంలో, షేక్ ఫరీద్ గారి సహకారంతో మల్కాజ్‌గిరి నియోజకవర్గం వినాయక నగర్‌లో రోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మల్కాజ్‌గిరి శాసనసభ్యులు శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు, నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ అవినాష్ గారు, గిగ్ వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు అత్తినమోని నాగేష్ కుమార్ గారు, సంతోష్ గుప్తా గారు, కరీం గారు, తగరం సంతోష్ గారు, మహమ్మద్ మజార్ గారు, గాజులపాటి నరేష్ గారు, పోతరాజు వీరయ్య గారు పాల్గొన్నారు. డెలివరీ బాయ్స్‌తో పాటు ఆటో, డీసీఎం, టాక్సీ డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ,డెలివరీ బాయ్స్ నిత్యం కంపెనీల టార్గెట్ల విధానంతో పోరాడుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, డ్రైవర్ లేదా డెలివరీ బాయ్ అనగా ఒక్క వ్యక్తి కాదు – ఒక కుటుంబానికి ఆధారం అని తెలిపారు. కుటుంబ భద్రతను దృష్టిలో పెట్టుకొని డ్రైవర్లు, డెలివరీ బాయ్స్ జాగ్రత్తగా విధులు నిర్వహించాలని




కోరారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలిమద్యం సేవించి వాహనం నడపకూడదుఅధిక వేగం నివారించాలిమొబైల్ ఫోన్ వాడుతూ డ్రైవింగ్ చేయరాదుఎస్సై అవినాష్ గారు మాట్లాడుతూ,డ్రైవర్లు మరియు డెలివరీ బాయ్స్‌కు నిత్యం పోలీస్ శాఖ అండగా ఉంటుందని, ట్రాఫిక్ నియమాలు పాటిస్తే ప్రమాదాలను చాలా వరకు తగ్గించవచ్చని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్, రోడ్డు నియమాలను తప్పకుండా పాటించాలి కోరారు. ట్రాఫిక్ రూల్స్ పాటిస్తున్న వారికి పుష్పగుచ్ఛని ఇచ్చి అభినందనలు తెలిపారుటాక్సీ గిగ్ మరియు ప్లాట్ ఫామ్ వర్కర్స్ అధ్యక్షులు నాగేష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశవ్యాప్తంగా ఓవర్స్ స్పీడ్‌తో 1.24 లక్షల మరణాలు జరిగాయి, 2024లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 1.77 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. 69,088 మంది సీట్బెల్ట్, హెల్మెట్ వాడకపోవడం వల్ల మరణించారని నాగేష్ కుమార్ తెలిపారు, స్పీడ్ డ్రైవింగ్ మరణాల్లో తమిళనాడు మొదటి స్థానంలో, కర్ణాటక, మధ్య ప్రదేశ్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయన్నారు. మొబైల్ ఫోన్ డ్రైవింగ్, సీటు బెల్టు లేకుండా ప్రయాణించడంలో తెలుగు రాష్ట్రాలు ఒకటి రెండు స్థానంలో ఉన్నాయని తెలిపారు, 2023లో తగ్గిన మరణాలు 2024 2025 లో ఏడాది మళ్లీ పెరిగాయని నాగేష్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన పెంచి, డ్రైవర్లు మరియు గిగ్ వర్కర్ల భద్రతను కాపాడుకోవడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## కోకట్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

-- తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య.

-- వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా,ఐపీఎస్ ఆదేశాల మేరకు,



**యాలాల్ మండలం, జనవరి,21(సమయం న్యూస్) :** తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య ఆధ్వర్యంలో యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కోకట్ గ్రామం, ఇందిరమ్మ కాలనీలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ టౌన్ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, కరన్ కోట్ సీఐ ప్రవీణ్ కుమార్ రెడ్డితో పాటు తాండూర్ సబ్ డివిజన్‌కు చెందిన 8 మంది ఎస్సైలు మరియు 50 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కాలనీలో ముమ్మరంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు, ప్రతి ఇంటిని పరిశీలించి అనుమానితుల వివరాలను సేకరించారు. ఈ తనిఖీల్లో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 17 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు డీఎస్పీ గారు అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి తాండూర్ డీఎస్పీ ఎన్. యాదయ్య మాట్లాడుతూ.. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, నేరాల నియంత్రణే లక్ష్యంగా ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామంలో కొత్త వ్యక్తులు సంచరిస్తున్నా లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన కోరారు. "నేర రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలి. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, చట్టవిరుద్ధమైన పనులకు పాల్పడకుండా చూసుకోవాలి. వాహనదారులు తప్పనిసరిగా ఆర్.సి, ఇన్సూరెన్స్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను కలిగి ఉండాలి" అని ఆయన హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా గ్రామాల్లో సిసి కెమెరాల ప్రాముఖ్యతను డీఎస్పీ వివరించారు. మూడో కన్నుగా పిలవబడే సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలు మరియు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టవచ్చని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీ (ఓటీపీ)లు చెప్పవద్దని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, పోలీసులకు మరియు ప్రజలకు మధ్య సమన్వయం పెరగడానికే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డీఎస్పీ యాదయ్య స్పష్టం చేశారు.

## రైతులకి వ్యవసాయమే జీవనాధారం

--ప్రజలకు పథకాల మీద అవగహన అవసరం -చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్



**ఉట్కూరు మండలం, జనవరి,21(సమయం న్యూస్):** నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం వల్లంపల్లి గ్రామము ఉట్కూర్ మండలం లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ లక్ష్మిపతి గౌడ్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ వారు మాట్లాడుతూ రైతులకు ప్రోత్సాహకాలు, ప్రభుత్వ విధానాల గురించి వివరించారు, రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి. ఇది మన ఆరోగ్యానికే కాదు, భూమికి కూడా మంచిది. న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. డ్రగ్స్ వంటి వాటి పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, అలాంటి విక్రయాలు, సేవించే వారికి దూరంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి. పర్యావరణాన్ని కాపాడుతూ – సురక్షితమైన భవిష్యత్తును నిర్మించాలి. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదవారు 15100 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి ఉచిత న్యాయము పొందావచ్చు. లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం (పోక్సో చట్టం) సామాజిక రక్షణ బాల కార్మికుల నుంచి పిల్లలను రక్షించడానికి సామాజిక రక్షణ వ్యవస్థలు పలు చట్టాల వాటిపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి, రోడ్డు ప్రమాదాలు చాలా కుటుంబాలను తీవ్ర విషాదంలోకి నెడుతున్నాయి. విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి, బాలకార్మిక వ్యవస్థ రూపుమాపాలి,18 సంవత్సరాలు కాకముందే పెళ్లిళ్ల చేయరాదు. బాల్యవివాహాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలి. అలాగే పర్యావరణాన్ని కాపాడుతూ – సురక్షితమైన భవిష్యత్తును నిర్మించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరి (పంచాయతీ సెక్రటరీ), సాయి బాబా (ఏ.ఎస్.ఐ.) కానిస్టేబుల్ (హెడ్ కానిస్టేబుల్ ) వాణి కస్తూరి (వల్లంపల్లి గ్రామ సర్పంచు), జి.నర్సప్ప (ఉపసర్పంచు) పర లీగల్ వాలంటీర్స్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పరిగిలో రైతు విజ్ఞాన కేంద్రం ఏర్పాటు రైతులకు వరం

- ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి-రైతుల అభివృద్ధే లక్ష్యం
- పరిగిలో విజ్ఞాన కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్




**పరిగి మున్సిపల్, జనవరి,21(సమయం న్యూస్) :** పరిగి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం (పిజెటిఎస్ఏయు) ఆధ్వర్యంలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (కృషి విజ్ఞాన కేంద్రం), వికారాబాద్ జిల్లా కార్యాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పిజెటిఎస్ఏయు వైస్ ఛాన్సలర్ డా.అల్దస్ జానయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులకు ఆధునిక వ్యవసాయ పనిముట్లు, పంటల పెంపకానికి అవసరమైన చెట్ల మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం పరిగి ఎమ్మెల్యే మాట్లాడుతూ...తాను ఒక రైతు బిడ్డనైనందున తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రాన్ని పరిగి నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. పిజెటిఎస్ఏయు వైస్ ఛాన్సలర్ డా. అల్దస్ జానయ్య రైతుల అభివృద్ధి కోసం తన జీవితకాలం అనేక పరిశోధనలు, సంస్కరణలు చేపట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. రంగంపల్లి గ్రామం సమీపంలో 20 ఎకరాల విస్తీర్ణంలో పండ్లు, ఫ్రూట్స్, ఫ్లవర్స్ ఎస్టాబ్లిష్ చేయడానికి జిల్లా కలెక్టర్‌తో చర్చలు జరిగాయని చెప్పారు. ఇది పరిగి ప్రాంత రైతులకు ఆదాయ వనరుగా మారుతుందని తెలిపారు. బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలపై రాహుల్ గాంధీ పోరాటం చేసి రైతులకు బాసటగా నిలిచారని గుర్తు చేశారు. రైతులు అభివృద్ధి చెందాలంటే.. రైతు విజ్ఞాన కేంద్రాలు ఉండాలి, సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలని, శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయాలని అన్నారు. ఈ కేంద్రం పరిగి నియోజకవర్గ రైతులకే కాకుండా వికారాబాద్ జిల్లా పరిధిలోని కొడంగల్, తాండూర్, వికారాబాద్ నియోజకవర్గ రైతులకు కూడా ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో ఒక పెద్ద షెడ్డును ఎమ్మెల్యే నిధుల ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. రైతులందరూ ఆధునిక టెక్నాలజీ వినియోగించుకోవాలని,శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రెడ్డి రైతుల అభివృద్ధి కోసం సబ్సిడీలతో పనిముట్లు, పరికరాలు పెద్ద ఎత్తున పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ, హార్టికల్చర్ జిల్లా అధికారులు, యూనివర్సిటీ కి సంబంధించిన వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు, మున్సిపల్ కమిషనర్, అధికారులు, బ్లాక్ అధ్యక్షులు పార్థసారథి పంతులు, పరిగి మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి, కుల్కచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష్ణ, పరిగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి.అయూబ్, డిసిసి ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దండు అశోక్, అనెం ఆంజనేయులు, పాలాది శ్రీనివాస్ గుప్తా, గోపాల్, కుడుముల వెంకటేష్, తౌరియా నాయక్, చిన్న నర్సింలు, మాధవ రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు జగన్, రామకృష్ణారెడ్డి, రవికాంత్ రెడ్డి,అయూబ్, ఆనంద్, వెంకటేష్, భాస్కర్ రెడ్డి, శ్రీధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతర భక్తులు,పోలీస్ సిబ్బంది మాస్కులు ఉచితంగా పంపిణీ.



**వరంగల్ జనవరి21( సమయం న్యూస్).** మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర సందర్భంగా ప్రజారోగ్య భద్రతను కాపాడటానికి మరియు విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకోవాలనే లక్ష్యంతో, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వరంగల్ శాఖ, రాష్ట్ర శాఖతో కలిసి ఒక ముఖ్యమైన కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ ప్రజారోగ్య కార్యక్రమంలో భాగంగా, జాతరకు వచ్చే భక్తులు మరియు విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందికి రక్షణ కల్పించేందుకు, గుంపుల భద్రతను మెరుగుపరిచేందుకు మరియు అంటువ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు 25,000 ముఖ కవచాలను (మాస్కులు) వరంగల్ శాఖ పంపిణీ చేసింది. ఈ మాస్కులను ములుగు జిల్లా గౌరవనీయ కలెక్టర్ గారు శ్రీ టి.ఎస్. దివాకర్ గారు మరియు ములుగు జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ ఆఫీస్ లో అధికారికంగా అందజేశారు. వీటిని జాతర విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది మరియు భక్తులకు సరైన విధంగా పంపిణీ చేయనున్నారు. లక్షలాది మంది భక్తులు హాజరయ్యే ఈ మహా జాతర వంటి భారీ ఆధ్యాత్మిక జాతర సమయంలో ప్రజారోగ్య భద్రత, సమాజ సంక్షేమం పట్ల తమ అంకితభావాన్ని వరంగల్ మరోసారి స్పష్టం చేసింది. ముఖ కవచాల వినియోగం, పరిశుభ్రత పాటించడం, సమయానికి వైద్య సేవలు అందించడం వంటి నిరోధక చర్యలు ఇలాంటి మహా కార్యక్రమాల్లో ఆరోగ్య ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వరంగల్ అధ్యక్షులు డా పి.మన్మోహన్ రాజు పేర్కొన్నారు. ప్రజలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన జాతర నిర్వహణ కోసం జిల్లా యంత్రాంగం మరియు పోలీస్ శాఖతో కలిసి పనిచేస్తామని వరంగల్ మరియు రాష్ట్ర నాయకత్వం ఈ సందర్భంగా తెలియజేశాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:డా. పి. మన్మోహన్ రాజు -- అధ్యక్షులు, వరంగల్‌డా. వి. నరేష్ కుమార్ -- ఆర్థిక కార్యదర్శి, × వరంగల్‌డా. బండెల మోహన్ రావు -- జాజ సభ్యులు, డ మేడారం జాతర కమిటీ సభ్యులుడా. కస్తూరి ప్రమీల -- రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు డ జాతర కమిటీ సభ్యులు

## ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలి.

.. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

మాత శిశు ఆసుపత్రి ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, జనవరి-21( సమయం న్యూస్).:** ఎంసిహెచ్ ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని హెల్ప్ డెస్క్, స్కానింగ్ రూమ్, చిన్న పిల్లల వార్డు, ఆప్తామాలజిస్ట్ ఓపి వార్డ్, ఫార్మసి, ఆర్టో, జనరల్ వార్డులను, ప్రసూతి ఓపి, పాలాటివ్ కేర్ వార్డ్, డయాగ్నోస్టిక్ హబ్, బ్లడ్ బ్యాంక్ లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఫార్మసీ స్టోర్ లో అవసరమైన అన్ని రకాల మందులు అందుబాటులో పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. ల్యాబ్ లో రక్త పరీక్షల నిర్వహణకు ఏమైనా పరికరాలు అవసరం ఉంటే వివరాలు అందించాలని అన్నారు. ఎం.సి. హెచ్ నందు గర్భిణీ మహిళలకు , పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏమైనా పరికరాలు అవసరమైతే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి పనులను కలెక్టర్ పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పి.ఓ.డాక్టర్ వాణిశ్రీ, ఆరుషతీఎంట్ డాక్టర్ విజయ్, జనరల్ సర్జన్ డాక్టర్ సాయి ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలి

బాధితులకు పరిహారం అందించాలి ...కుల నిర్మూలన జరగాలి

ఎస్సీ, ఎస్టీ ,అట్రాసిటీ కేసుల పరిష్కారం కోసం జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ, అట్రాసిటీ ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ జనవరి21( సమయం న్యూస్):** బుధవారం జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మీటింగ్ సమావేశం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ తో పాటు ,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్ తోపాటు జిల్లా విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. కుల నిర్మూలన జరగాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతి సాధించాలని, బాధితులకు సత్వరమే పరిహారం అందించాలని, జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఫాస్ట్ ట్రాక్‌కోర్టును ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పురోగతికి చర్యలు చేపడుతున్నట్లు, బాధితులకు పోలీస్ శాఖ తరఫున అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఎస్సీ ,ఎస్టీ లలో అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కరించాలని, జనవరి 26వ తేదీన అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టాలని, బాధితులకు పరిహారం ఇవ్వడంలో ఆలస్యమైతుందని, ఎవరైనా బాధితుల పిల్లలు ఉంటే వారికి విద్య, వైద్యం అందించాలని, జిల్లాలో పౌర హక్కుల దినోత్సవం క్రమం తప్పకుండా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ను జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, డీఆరుఓబతీశీ‌ం భుజంగారావు, ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి శాఖ అధికారి విజయలక్ష్మి,తూఫ్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి, మెదక్ ఆర్డీఓ రమాదేవి, జిల్లా అధికారులు, కమిటీ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతరిక్ష యుగం ముగింపు!

నాసాలో 27 సంవత్సరాల స్ఫూర్తిదాయకమైన కెరీర్ తర్వాత, తన అద్భుతమైన నాయకత్వం మరియు అంతరిక్ష విమాన విజయాలకు పేరుగాంచిన అనుభవజ్ఞురాలైన వ్యోమగామి సునీతా విలియమ్స్, డిసెంబర్ 27, 2025 నుండి అధికారికంగా ఖా అంతరిక్ష సంస్థ నుండి పదవీ విరమణ చేశారు.ఆమె పదవీ విరమణ మానవ అంతరిక్ష పరిశోధనలో ఒక పురాణ అధ్యాయానికి ముగింపు పలికింది మరియు ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చిన వారసత్వాన్ని మిగిల్చింది.అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో మూడు మిషన్లలో విలియమ్స్ అసాధారణంగా 608 రోజులు అంతరిక్షంలో గడిపారు, ఇది హీరాలా వ్యోమగాములలో రెండవ అత్యధిక సంచిత సమయం, మరియు హీరాలా చరిత్రలో ఏ మహిళ అయినా అత్యధికంగా 62 గంటలకు పైగా తొమ్మిది అంతరిక్ష నడకలను పూర్తి చేశారు.బోయింగ్ యొక్క కొత్త స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో ఒక సాధారణ పరీక్షా విమానాన్ని పొడిగించినప్పుడు ఆమె చివరి మిషన్ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది, మార్చి 2025లో స్పేస్‌ఎక్స్ క్రూ డ్రాగన్ క్యాప్సూల్‌లో భూమికి సురక్షితంగా తిరిగి రావడానికి ముందు ×లో తొమ్మిది నెలల చారిత్రాత్మక బసగా ఆమె చివరి మిషన్‌ను మార్చింది.

## యాలాల మండలంలో చైన్ స్నాచింగ్ కలకలం

మహిళ మెడలో నుంచి ఐదు తులాల బంగారం గొలుసు లాక్కెళ్లిన దుండగులు

**యాలాల మండలం, జనవరి,21(సమయం న్యూస్):** వికారాబాద్ జిల్లా యాలాల మండలం కమాల్ పూర్ – విశ్వనాథ్ పూర్ గ్రామ శివారులో తాండూర్ నుండి దుప్పర్ల వెళుతున్న అన్నా చెల్లెలు గోపాల్ రెడ్డి వెంకటమ్మ ను పోలీసులమని బెదిరించి బంగారం వెళ్ళన్న ఓ బైక్ హిస్ట్ మహిళా మెడలో నుంచి ఐదు తులాల బంగారు గొలుసు లాక్కెళ్ళి దుండగులు. మంకీ క్యాప్ లు ధరించి పల్సర్ బైక్ తోపాటు మరో బైక్ పై మొత్తం నలుగురు వ్యక్తుల టీం ఈ ఘాతుకానికి పాల్పడినట్లు బాధితులు తెలిపారు.బాధితుల ద్వారా విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి వెళ్లిన యాలాల పోలీసులు, కొనసాగుతున్న విచారణ

## అబ్దుల్ హమీద్ కు కంపార్ట్ ఐ ఏ ఎస్ గా ఎంపిక.



**సిద్దిపేట జనవరి21( సమయం న్యూస్):** సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ అమీద్ కు కంఫర్డ్ ఐఏఎస్ అధికారిగా సెలెక్ట్ అయ్యారు. ఈ మేరకు బుధవారం మినిస్ట్రీ ఆఫ్ పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్ ఽ పెన్షన్స్ ( డిపార్ట్మెంట్ ఆఫ్ పర్సనల్ ఽ ట్రైనింగ్స్ ) ద్వారా అ ౦డర్ సెక్రెటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నోటిఫికేషన్ జారీచేశారు. సిద్దిపేట జిల్లాలో 28 అక్టోబర్ 2024 నుండి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ గా ఆయన విధులు నిర్వహిస్తున్నారు.

## ఐదేళ్ళ బాలుడిపై వీధి కుక్కు దాడి చేసిన ఘటన సూరారం పియస్ పరిధిలో చోటు చేసుకుంది.



నిన్న ఉదయం సూరారం మసీదు ఆరు బయట ఆడుకుంటున్న ఓ ఐదేళ్ళ బాలుడిపై ఓ వీధికుక్క దాడిచేసి మొఖం పై గాయపర్చింది. బాలుడిపై కుక్క దాడి చేసే సమయంలో పక్కనే ఉన్న స్థానికులు అరవడంతో కుక్క బాలుడిని వదిలి వెళ్లిపోయింది.గాయపడిన బాలుడిని చికిత్స కోసం స్థానిక హస్పిటల్ కు తరలించారు.వీధికుక్క కరిచే ఘటన కొద్ది దూరంలో ఉన్న సీసీ కెమెరాలో రికార్డు అయింది.గత కొద్ది రోజులుగా వీధి కుక్కలు కాలనీలో స్వైరవిహారం చేస్తూ, భయాందోళనలు సృష్టిస్తున్నాయి..ఈ ఘటనపై గాజుల రామారం సర్కిల్ అధికారులకు సమాచారం ఇచ్చిన స్పందన లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు స్థానికులు.

# మహిళా సర్పంచులు స్వతంత్రంగా పనిచేయాలి

- గ్రామ బడ్జెట్‌ను సమర్థంగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి




**మహబూబ్ నగర్ జనవరి21( సమయం న్యూస్).** మహిళా సర్పంచులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, గ్రామ బడ్జెట్‌ను పారదర్శకంగా, సమర్థంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి బుధవారం బండమీదిపల్లి దుర్గాబాయి మహిళాశిశు వికాస కేంద్రము లో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ సర్పంచ్ ల ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మహిళా సర్పంచులకు ఉద్దేశించి అన్నారు.మహబూబాబాద్, గండీడ్ , హన్వాడ , మహబూబ్ నగర్ రూరల్ మండలాలకు చెందిన నూతన సర్పంచులకు జనవరి 19 నుంచి 23 వరకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది.సర్పంచుల విధులు, బాధ్యతలపై కలెక్టర్ వివరంగా చర్చిస్తూ, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకుని గ్రామాల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై పూర్తి అవగాహన పొందాలని సూచించారు.ఈ శిక్షణలో పంచాయతీ రాజ్ చట్టం--1993, 73వ రాజ్యాంగ సవరణ ద్వారా సర్పంచులకు కల్పించిన అధికారాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అందుకే సర్పంచులకు అందించిన మార్గదర్శక పుస్తకం, నియమావళిని తప్పనిసరిగా చదివి చట్టాలు, నిబంధనలు, విధానాలపై స్పష్టత తెచ్చుకోవాలని ఆదేశించారు.గ్రామ పంచాయతీలో గ్రామ సభ అత్యంత ముఖ్యమైన వ్యవస్థ అని పేర్కొంటూ, ప్రతి రెండు నెలలకు ఒకసారి గ్రామ సభలు నిర్వహించి ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించాలన్నారు. గ్రామ సభల్లో పేదలు, వికలాంగులు, వృద్ధులు, మహిళలు, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు గ్రామ అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు.గ్రామాభివృద్ధిలో ఎలాంటి భేదాభిప్రాయాలు లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని సర్పంచులకు సూచించారు. పారిశుధ్యం, తాగునీరు, హరితహారం అంశాలతో పాటు ఉపాధి హామీ పథకం కింద పనులకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.ఉపాధి హామీ పథకం కింద గ్రామ సంఘాల భవనాలు (ఎా భవనాలు), అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, ప్రాథమిక పాఠశాలల్లో ప్రహరీ గోడలు, మరుగుదొడ్లు నిర్మించడంతో పాటు గ్రామంలోని ప్రతి పిల్లవాడిని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత సర్పంచులదేనని తెలిపారు.పంచాయతీ కార్యదర్శులతో సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ విధానాలు, నిబంధనలను కచ్చితంగా పాటించాలని, గ్రామ సభ అనుమతి లేకుండా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకూడదని కలెక్టర్ హెచ్చరించారు.మహిళా సర్పంచులు ధైర్యంగా, స్వతంత్రంగా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి నాయకత్వం వహించాలని, బడ్జెట్ కేటాయింపులు సక్రమంగా చేసి ఆదాయం--వ్యయాల మధ్య సమతుల్యత పాటించాలని సూచించారు.ప్రతి సర్పంచ్ తమ గ్రామ పంచాయతీని ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డి పి ఓ వెంకట రెడ్డి, ట్రైనీ డి పి ఓ నిఖిల, డి ఎల్ పి ఓ రామ్ మోహన్, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయం ద్వారా గుణాత్మక విద్య

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జనవరి 21( సమయం న్యూస్):** కేంద్రీయ విద్యాలయం ద్వారా విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన గుణాత్మక విద్య అందించబడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం గుడిపేటలో గల ప్రధానమంత్రి శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాటు చేసిన వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయాల ద్వారా గుణాత్మక విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో పాఠశాల నిర్వహణ కమిటీ ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు జరుగుతూ ఉంటాయని, ఈ నేపథ్యంలో వారి పిల్లలకు విద్యా సంవత్సరంలో ఆటంకం కలగకుండా ఈ విద్యాలయాల ద్వారా విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. భారత ప్రభుత్వం ప్రతి జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేసి నిర్ణీత సీట్లు కల్పించడం జరిగిందని, సీట్ల ఎంపికలో పూర్తి పారదర్శకంగా లాటరీ పద్ధతిన విద్యార్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ, సైనిక్ పాఠశాలల ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, సంగీతం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కళలు, చిత్రలేఖనం ఇతర విభాగాలలో రాణించేలా ప్రోత్సాహించడం జరుగుతుందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయలో విద్యాభ్యాసించిన విద్యార్థులు సమాజంలో అన్ని రంగాలలో రాణిస్తూ అద్భుతాలు సృష్టించగలరని, నాయకత్వ లక్షణాలు అలవడతాయని, కష్టపడి పని చేయడం, టీం వర్క్ అలవాటు అవుతుందని తెలిపారు. ఇతర పాఠశాలలతో పోలిస్తే కేంద్రీయ విద్యాలయంలో విద్యా విధానాలు వేరుగా ఉంటాయని తెలిపారు. విద్యాలయ భవనాలలో పూర్తి సౌకర్యాలు కల్పించబడి, నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యా బోధన జరుగుతుందని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే భావితరాలను తీర్చిదిద్దడం జరుగుతుందని, ప్రీ స్కూలింగ్ పద్ధతిని ప్రారంభించడం జరిగిందని, విద్యాలయంలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించడం జరిగిందని తెలిపారు. కేంద్రీయ విద్యాలయం విద్యార్థికి సమాజంలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, అన్ని రంగాలలో క్రీడా స్ఫూర్తితో ఉండాలని, గెలుపు మాత్రమే కాకుండా అందరితో స్నేహభావంతో కలిసి ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.అనంతరం నస్పూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న బాలసదనము భవన నిర్మాణ పనులను సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. బాలల సంరక్షణ కొరకు 1 కోటి 34 లక్షల రూపాయల మిషన్ వాత్సల్య నిధులతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని, పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల పట్టణంలోని పాత మంచిర్యాల ప్రాంతంలో కొనసాగుతున్న ఇందిరా మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా నిరంతరంగా కొనసాగాలి

-- ముందస్తు చర్యలు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ జనవరి21( సమయం న్యూస్):** రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని అన్ని మండలాల గ్రామాలు, హాబిటేషన్లకు మిషన్ భగీరథ ద్వారా అందుతున్న తాగునీటి సరఫరాపై జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా తాగునీటి డిమాండ్--సరఫరా వివరాలు, ఎదురవుతున్న సమస్యలపై నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పైప్‌లైన్ మరమ్మతులు, పంప్‌సెట్ల పనితీరు, ఓవర్‌హెడ్ ట్యాంకుల మరమ్మతులు, టెయిల్ ఎండ్ హాబిటేషన్లలో అవసరమైతే స్థానిక బోరు బావుల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఫిబ్రవరి 1వ తేదీ నాటికి ప్రతి గ్రామంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి తాగునీటి సమస్యలు, అందుబాటులో ఉన్న నీటి వనరులు, పైప్‌లైన్ పనితీరు తదితర అంశాలను గుర్తించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ జల్ సేవా ఆంకలన్ పథకం కింద ప్రతి గ్రామ పంచాయతీ తాగునీటి సరఫరాకు సంబంధించిన గ్రామాల వారీ వివరాలను తప్పనిసరిగా ఫిబ్రవరి చివరి లోగా 100 శాతం అప్‌డేట్ చేయాలని తెలిపారు.ఈ ప్రక్రియలో భాగంగా గ్రామ నీటి--పారిశుద్ధ్య కమిటీలు (జల్ పాణి సమితులు) ఏర్పాటు చేయాలని, జనవరి 26లోపు గ్రామ సభలు నిర్వహించి ఆమోదం పొందిన అనంతరం ఫిబ్రవరి చివరి నాటికి పంచాయతీ కార్యదర్శులు జల్ సేవా ఆంకలన్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అదనంగా, ప్రతి మండలంలో వీణాలు, మండల‌ాజు, ఇన్‌చార్జ్‌ాజు, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్‌లతో మండల స్థాయి బృందాలు ఏర్పాటు చేసి గ్రామాల వారీగా, మండలాల వారీగా నీటి అవసరాలు, మౌలిక సదుపాయాల మరమ్మత్తులపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. తాగునీటి సరఫరా తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ నీటి వనరులను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టి వేసవి ప్రారంభానికి ముందు ఎలాంటి తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పంచాయతీ అధికారి వెంకట్ రెడ్డి, వీణాలు, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.



నేడు విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ లో జరిగిన శ్రీ శ్రీ కళా వేదిక కార్య క్రమంలో పోలీస్ టాస్క్ ఫోర్స్ S P konda Narasimharao garu,vari srimathi alimelu మంగతాయారు, శ్రీ శ్రీ అంతర్జాతీయ కళావేదిక C E O sri katthimanda prathap, రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి ఈశ్వరి భూషణ్ గారు ఏపీ మీడియా అకాడమీ పూర్వ కార్యదర్శి,మామిడిపల్లి బాల గంగాధర్ తిలక్ ను ఘనముగా సన్మానించి, సత్కరించారు.

## ఓం ఐం సరస్వత్యై నమః

**బాసర జనవరి21( సమయం న్యూస్):** వసంత పంచమి సందర్భంగా ఈనెల 23వ తేదీ రోజున సాయంత్రం 6.30 ని ల నుండి ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సాక్షాత్ వేదవ్యాస ప్రతిష్టిత బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవస్థానం లో ప్రముఖ వీణా వాద్య విద్వాంసురాలుశ్రీమతి పోతరాజు జయలక్ష్మి గారి ఆధ్వర్యంలో అష్టోత్తరశత (108) కచ్ఛపీ వీణానాద నీరాజనార్చన కార్యక్రమం నిర్వహించబడును ఇంతటి మహిమాన్వితమైన కార్యక్రమం లో అత్యంత భక్తి శ్రద్ధలతో శ్రోతలు అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందగలరని కోరనైనది

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య ఐ.ఎ.ఎస్. గా ఖరారు

**మంచిర్యాల జనవరి 21.( సమయం న్యూస్):** మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా విధులు నిర్వహిస్తున్న పి. చంద్రయ్య భారత ప్రభుత్వ పర్సనల్, పబ్లిక్ గ్రీవెన్స్ ఽ పెన్షన్స్ మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ ప్రకారం ఐ.ఏ.ఎస్. గా ఖరారు చేయడం జరిగింది. జూలై 17, 2025 న మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టి విధులు నిర్వహిస్తున్నారు.

# నాగ్‌పూర్‌లో పరుగుల సునామీ

## కివీస్‌పై భారత్ ఘన విజయం





## తొలి టీ20లో 48 పరుగుల తేడాతో న్యూజిలాండ్ చిత్తు

- సిక్సర్ల వర్షం కురిపించిన అభిషేక్ శర్మ (84)
- ఫినిషింగ్ టచ్ ఇచ్చిన రింకూ సింగ్ (44 నాటౌట్)
- భారీ లక్ష్యఛేదనలో పోరాడి ఓడిన గ్లెన్ ఫిలిప్స్ (78)
- సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి టీమిండియా

**నాగ్‌పూర్, జనవరి 22 :** నాగ్‌పూర్ వేదికగా బుధవారం జరిగిన భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన తొలి టీ20 మ్యాచ్ అభిమానులకు అసలైన మజాను పంచింది. బౌండరీలు, సిక్సర్లతో హోరెత్తిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 48 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యాన్ని సంపాదించింది. భారత యువ బ్యాటర్ల విధ్వంసానికి కివీస్ బౌలర్లు బెంబేలెత్తిపోగా, భారత బౌలర్లు కట్టుదిట్టమైన బౌలింగ్‌తో ప్రత్యర్థిని కట్టడి చేశారు.

### టాస్ ఓడి.. బ్యాట్‌తో గెలిచి..

టాస్ గెలిచిన న్యూజిలాండ్ కెప్టెన్ బౌలింగ్ ఎంచుకోగా, భారత్ మొదట బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ శుభారంభం అందించే ప్రయత్నం చేసినా, పవర్ ప్లేలో దూకుడుగా ఆడే క్రమంలో వికెట్లు కోల్పోయారు. కానీ, వన్ డౌన్‌లో వచ్చిన యువ సంచలనం అభిషేక్ శర్మ మైదానంలో అడుగుపెట్టినప్పటి నుంచే కివీస్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 35 బంతుల్లోనే 84 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతని ఇన్నింగ్స్‌లో ఏకంగా 8 భారీ సిక్సర్లు, 6 ఫోర్లు ఉండటం విశేషం. స్టేడియం నలువైపులా షాట్లు కొడుతూ నాగ్‌పూర్ ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు.

### మిడిల్ ఆర్డర్, ఫినిషర్ల మెరుపులు..

కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (32) తనదైన శైలిలో కొన్ని క్లాసిక్ షాట్లు ఆడి స్కోరు వేగం తగ్గకుండా చూశాడు. ఇక చివర్లో 'ఫినిషర్' రింకూ సింగ్ మరోసారి తన విలువను చాటుకున్నాడు. కేవలం 20 బంతుల్లోనే 44 పరుగులు (నాటౌట్) చేసి, భారత్ స్కోరును 238 పరుగుల భారీ స్థాయికి చేర్చాడు. నిర్ణీత 20 ఓవర్లలో భారత్ 7 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. కివీస్ బౌలర్లలో ఫెర్గూసన్ మినహా మిగతా వారందరూ భారీగా పరుగులు సమర్పించుకున్నారు.

### ఒంటరి పోరాటం చేసిన ఫిలిప్స్..

239 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఆరంభంలోనే తడబడింది. భారత పేసర్లు, స్పిన్నర్లు ఆరంభంలోనే వికెట్లు తీసి కివీస్‌ను ఒత్తిడిలోకి నెట్టారు. అయితే, గ్లెన్ ఫిలిప్స్ మాత్రం భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. 40 బంతుల్లో 78 పరుగులు చేసిన ఫిలిప్స్ మ్యాచ్‌పై ఆశలు రేకెత్తించినప్పటికీ, అతనికి మిగతా బ్యాటర్ల నుంచి సరైన సహకారం లభించలేదు. డారిల్ మిచెల్, చాప్‌మన్ విఫలమవడంతో కివీస్ ఇన్నింగ్స్ 190/7 వద్దే ఆగిపోయింది.

### బౌలర్ల సమిష్టి కృషి..

భారత బౌలింగ్ దళం సమిష్టిగా రాణించింది. స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి తన మాయాజాలంతో 2 కీలక వికెట్లు తీయగా, పేసర్ శివమ్ దూబే కూడా 2 వికెట్లు పడగొట్టాడు. అర్ష్‌దీప్ సింగ్, అక్షర్ పటేల్ పొదుపుగా బౌలింగ్ చేసి కివీస్ పరుగుల వేగానికి కళ్లెం వేశారు. అద్భుత ఇన్నింగ్స్ ఆడిన అభిషేక్ శర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఈ విజయంతో సిరీస్‌లో భారత్ ముందంజలో ఉండగా, రెండో టీ20 శనివారం జరగనుంది.

## చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ

**టీ20ల్లో ప్రపంచ రికార్డు.. సూర్య, రోహిత్ వెనక్కి.. 25 బంతుల్లోపే 8 సార్లు అర్ధశతకాలు**

*నాగ్‌పూర్, జనవరి 22: టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ టీ20ల్లో కొత్త చరిత్ర సృష్టించాడు. బుధవారం న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాది పలు రికార్డులు బద్దలు కొట్టాడు. అంతర్జాతీయ టీ20ల్లో 25 బంతుల్లోపే అత్యధిక సార్లు (8 సార్లు) అర్ధశతకాలు సాధించిన బ్యాటర్‌గా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఈ క్రమంలో సూర్యకుమార్ యాదవ్, ఫిల్ సాల్ట్‌లను వెనక్కి నెట్టాడు. అలాగే కివీస్‌పై అత్యంత వేగంగా (22 బంతుల్లో) హాఫ్ సెంచరీ చేసిన భారత బ్యాటర్‌గా రోహిత్, రాహుల్ రికార్డులను అధిగమించాడు. ఈ మ్యాచ్‌లో అభిషేక్ 35 బంతుల్లో 84 పరుగులతో విధ్వంసం సృష్టించాడు.*

## టీ20 ప్రపంచ కప్

## 15 జట్ల స్క్వాడ్స్ విడుదల

**సూర్య సారథ్యంలో భారత జట్టు.. వైస్ కెప్టెన్‌గా అక్షర్**

**ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా జట్ల ప్రకటన**

***టీ20 ప్రపంచ కప్ కోసం వివిధ దేశాలు తమ జట్లను ప్రకటించాయి. సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలో భారత జట్టు బరిలోకి దిగుతుండగా, మిగిలిన దేశాలు కూడా తమ బలమైన జట్లను ఎంపిక చేశాయి. ఆయా జట్ల పూర్తి వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి:***

### భారత జట్టు

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అక్షర్ పటేల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, రింకూ సింగ్, జితేష్ శర్మ (కీపర్).

### ఆస్ట్రేలియా (తాత్కాలిక)

మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కొన్నోలీ, ప్యాట్ కమిన్స్, టిమ్ డేవిడ్, కామెరాన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమాన్, గ్లెన్ మాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, ఆడమ్ జంపా.

### ఇంగ్లాండ్ (తాత్కాలిక)

హ్యారీ బ్రూక్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జోఫ్రా ఆర్చర్, టామ్ బాంటన్, జాకబ్ బెథెల్, జోస్ బట్లర్, సామ్ కరన్, లియామ్ డాసన్, బెన్ డకెట్, విల్ జాక్స్, జామీ ఓవర్టన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, జోష్ టోంగ్, ల్యూక్ వుడ్.

### దక్షిణాఫ్రికా

ఐడెన్ మార్క్రమ్ (కెప్టెన్), క్వింటన్ డి కాక్, టోనీ డి జోర్జి, డెవాల్డ్ బ్రీవిస్, డేవిడ్ మిల్లర్, డొనోవన్ ఫెరీరా, మార్కో జాన్సెన్, కేశవ్ మహరాజ్, కగిసో రబడ, క్వేనా మఫాకా, లుంగి ఎన్‌గిడి, జాసన్ స్మిత్, కార్బిన్ బాష్, జార్జ్ లిండే.

### న్యూజిలాండ్

మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, లాకీ ఫెర్గూసన్, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, ఆడమ్ మిల్నే, జేమ్స్ నీషమ్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, టిమ్ సీఫెర్ట్, ఇష్ సోధి.

### ఆఫ్ఘనిస్థాన్

రషీద్ ఖాన్ (కెప్టెన్), నూర్ అహ్మద్, అబ్దుల్లా, సైదిఖుల్లా అటల్, ఫజల్హాక్ ఫరూకీ, రహ్మానుల్లా గుర్బాజ్, నవీన్ ఉల్ హక్, మహ్మద్ ఇషాక్, షాహిదుల్లా కమల్, మహ్మద్ నబీ, అజ్మతుల్లా ఒమర్జాయ్, దర్విష్ రసూలీ, ఇబ్రహీం జద్రాన్.

### బంగ్లాదేశ్

లిటన్ దాస్ (కెప్టెన్), తాంజిద్ హసన్, పర్వేజ్ హుస్సేన్ ఎమాన్, సైఫ్ హసన్, తౌహిద్ హృదయ్, షమీమ్ హుస్సేన్, నూరుల్ హసన్ సోహన్, మెహదీ హసన్, రిషాద్ హుస్సేన్, నసుమ్ అహ్మద్, ముస్తాఫిజుర్ రెహమాన్, తంజీమ్ హసన్ సాకిబ్.

### జింబాబ్వే

సికందర్ రజా (కెప్టెన్), బ్రియాన్ బెన్నెట్, ర్యాన్ బర్ల్, గ్రేమ్ క్రీమర్, బ్రాడ్లీ ఎవాన్స్, క్లైవ్ మదాండే, టినోటెండా మపోసా, తడివానాషే మారుమణి, వెల్లింగ్టన్ మసకద్జా, టోనీ మునియోంగా, బ్లెస్సింగ్ ముజారబానీ, రిచర్డ్ నగరవా.

### నెదర్లాండ్స్

స్కాట్ ఎడ్వర్డ్స్ (కెప్టెన్), కోలిన్ అకెర్మాన్, నోవా క్రూస్, బాస్ డి లీడే, ఆర్యన్ దత్, ఫ్రెడ్ క్లాసెన్, కైల్ క్లైన్, మైఖేల్ లెవిట్, మాక్స్ ఓడౌడ్, లోగాన్ వాన్ బీక్, టిమ్ వాన్ డెర్ గుగ్టెన్, పాల్ వాన్ మీకెరెన్, సాకిబ్ జుల్ఫికర్.

### ఐర్లాండ్

పాల్ స్టిర్లింగ్ (కెప్టెన్), మార్క్ అడైర్, రాస్ అడైర్, బెన్ వైట్, కర్టిస్ క్యాంఫర్, గారెత్ డెలానీ, జార్జ్ డాక్రెల్, మాథ్యూ హంఫ్రీస్, జోష్ లిటిల్, బారీ మెక్‌కార్తీ, హ్యారీ టెక్టార్, టిమ్ టెక్టార్, లోర్కాన్ టక్కర్, క్రెయిగ్ యంగ్.

### నేపాల్

రోహిత్ పౌడెల్ (కెప్టెన్), దీపేంద్ర సింగ్ ఎయిరి, సందీప్ లామిచానే, కుశాల్ భుర్టెల్, ఆసిఫ్ షేక్, సందీప్ జోరా, ఆరిఫ్ షేక్, బసీర్ అహ్మద్, సోంపాల్ కామీ, కరణ్ కెసి, నందన్ యాదవ్, గుల్షన్ ఝా, లలిత్ రాజ్‌బన్షి.

### ఒమన్

జతీందర్ సింగ్ (కెప్టెన్), వినాయక్ శుక్లా, మహ్మద్ నదీమ్, షకీల్ అహ్మద్, హమ్మద్ మీర్జా, వసీం అలీ, కరణ్ సోనోవాల్, షోయబ్ ఖాన్, నదీమ్ ఖాన్, సుఫ్యాన్ మెహమూద్, జై ఒడెదర, షఫీక్ జాన్, ఆశిష్ రమానంది.

### కెనడా

దిల్‌ప్రీత్ బజ్వా (కెప్టెన్), అజయ్ వీర్ హుండాల్, అన్ష్ పటేల్, ధిల్లాన్ హెలిగర్, హర్ష్ ఠాకర్, జస్కరన్‌దీప్ భట్టర్, కలీమ్ సనా, కన్వర్‌పాల్, నవనీత్ ధలీవాల్, నికోలస్ కిర్టన్, రవీందర్‌పాల్ సింగ్, సాద్ బిన్ జాఫర్, శ్రేయస్ మొవ్వ.

### నమీబియా

గెర్హార్డ్ ఎరాస్మస్ (కెప్టెన్), జేన్ గ్రీన్, బెర్నార్డ్ స్కోల్ట్జ్, రూబెన్ ట్రంపెల్మాన్, జె.జె. స్మిత్, జాన్ ఫ్రీలింక్, లారెన్స్, మలన్ క్రుగర్, నికోల్ లాఫ్టీ-ఈటన్, జాక్ బ్రాసెల్, బెన్ షికోంగో, టాంగెని లుంగమెని.

### ఇటలీ

వేన్ మాడ్సెన్ (కెప్టెన్), మార్కస్ కాంపోపియానో, జియాన్ పియరో మీడే, జైన్ అలీ, అలీ హసన్, క్రిషన్ జార్జ్, హ్యారీ మానెంటి, ఆంథోనీ మోస్కా, జస్టిన్ మోస్కా, సయ్యద్ నఖ్వీ, బెంజమిన్ మనేంటి, జస్‌ప్రీత్ సింగ్, గ్రాంట్ స్మత్స్.

## బంగ్లాదేశ్‌కు ఐసీసీ షాక్.. భారత్‌లో ఆడాల్సిందే

## వేదికల మార్పు విజ్ఞప్తిని తిరస్కరించిన అంతర్జాతీయ క్రికెట్ మండలి

- భారత్‌లో భద్రతాపరమైన ముప్పు లేదని స్పష్టీకరణ
- షెడ్యూల్ ప్రకారమే కోల్‌కతా, ముంబైలలో మ్యాచ్‌లు
- ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభం కానున్న టీ20 వరల్డ్ కప్



**దుబాయ్/ముంబై, జనవరి 22:** వచ్చే నెలలో భారత్‌లో జరగాల్సిన టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌ల వేదికలను మార్చాలంటూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) చేసిన విజ్ఞప్తిని అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఖరాఖండిగా తిరస్కరించింది. భారత్‌లో తమ ఆటగాళ్లకు భద్రత లేదంటూ వేదికలను శ్రీలంకకు మార్చాలని బీసీబీ కోరగా.. ఐసీసీ ఆ ప్రతిపాదనను తోసిపుచ్చింది. షెడ్యూల్ ప్రకారమే భారత్‌లో మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమావేశంలో ఐసీసీ ఈ నిర్ణయం తీసుకుంది. భారత్‌లో బంగ్లాదేశ్ ఆటగాళ్లు, అధికారులు, మీడియా, అభిమానులకు భద్రతాపరమైన ముప్పు ఉన్నట్లు ఎలాంటి ఆధారాలు లేవని ఐసీసీ తేల్చి చెప్పింది. వేదికలు మారుస్తే భవిష్యత్తులో ఇతర జట్ల నుంచి కూడా ఇలాంటి డిమాండ్లు వచ్చే ప్రమాదం ఉందని, అది ఐసీసీ తటస్థతను దెబ్బతీస్తుందని బోర్డు అభిప్రాయపడింది. భద్రతా కారణాల రీత్యా తాము భారత్‌కు రాలేమని బీసీబీ ఇటీవల లేఖ రాసిన విషయం తెలిసిందే. అయితే టోర్నీ ప్రారంభానికి (ఫిబ్రవరి 7) సమయం తక్కువగా ఉన్నందున వేదికల మార్పు సాధ్యం కాదని ఐసీసీ తేల్చి చెప్పింది. జనవరి 21లోగా నిర్ణయం తీసుకోవాలని డెడ్‌లైన్ విధించిన ఐసీసీ.. తాజా సమావేశంలో తన నిర్ణయాన్ని వెల్లడించింది. దీంతో బంగ్లాదేశ్ టోర్నీలో పాల్గొంటుందా? లేదా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

### షెడ్యూల్ ఇదే..

భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 7న ప్రారంభం కానుంది. షెడ్యూల్ ప్రకారం బంగ్లాదేశ్ గ్రూప్ దశలో మూడు మ్యాచ్‌లను కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో, ఒక మ్యాచ్‌ను ముంబైలోని వాంఖడే స్టేడియంలో ఆడాల్సి ఉంది.



పవన్ సార్.. ప్రధాని స్థాయికి ఎదిగినా

# ఆశ్చర్యం లేదు

## నటి నిధి అగర్వాల్ సంలచన కామెంట్స్

తన సినిమాల విడుదల సమయాల్లోనే కాకుండా తరచూ ఇంటర్వ్యూల్లో పాల్గొంటూ పలు ఆసక్తికర విషయాలను పంచుకుంటూ ఉంటారు నటి నిధి అగర్వాల్. తాజాగా ఆమె ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొని పవన్ కల్యాణ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. పవన్ కల్యాణ్ ఎంతోమందికి దేవుడితో సమానం. ఆయనంటే అంత క్రేజ్ ఉంది. అలాంటి అభిమానం కొందరికి మాత్రమే సొంతం. ఆయన కూడా అభిమానులను అలానే చూసుకుంటారు. ఆయనతో కలిసి వర్క్ చేసేటప్పుడు నేను ప్రత్యక్షంగా చూశాను. కలిసిన అందరితో బాగా మాట్లాడతారు. 'హరిహర వీరమల్లు'కు వర్క్ చేసే సమయంలో చాలా మంది నా దగ్గరకు వచ్చి 'మీరు మా దేవుడితో వర్క్ చేస్తున్నారు' అని అనేవారు. ఆయన నుంచి చాలా విషయాలు నేర్చుకోవచ్చు. ఎప్పుడూ పాజిటివ్‌గా ఉంటారు. వందశాతం కష్టపడతారు. ఎలాంటి విషయాన్నైనా ధైర్యంగా చెబుతారు. నిజాయతీగా ఉంటారు. సినిమాలతో సంబంధం లేకుండా ప్రజలు ఆయన్ని ఇష్టపడతారు. భవిష్యత్తులో ఆయన ప్రధాని అయినా ఆశ్చర్యపడను' అని నిధి అన్నారు.ఒకరిని ఉన్నతస్థానాలకు తీసుకెళ్లడానికి కాకుండా.. తొక్కేయడానికి భారీగా డబ్బులు ఖర్చు చేస్తున్నారు. నటీనటులకు కూడా ఎమోషన్స్ ఉంటాయి. నెగెటివ్ ప్రచారం వల్ల మానసికంగా కుంగిపోతారు. వాళ్లతో పాటు వాళ్ల కుటుంబాలు కూడా ఎంతో బాధను అనుభవిస్తాయని నిధి ఆవేదన వ్యక్తం చేశారు.

# షాహిద్, తృప్తి దిమ్రిల ఓ రోమియో

బాలీవుడ్ వెండితెరపై మరో క్రేజీ కాంబినేషన్ సందడి చేయబోతోంది. స్టార్ హీరో షాహిద్ కపూర్, సెన్సేషనల్ బ్యూటీ తృప్తి దిమ్రి జంటగా నటిస్తున్న భారీ యాక్షన్ రొమాంటిక్ డ్రామా 'ఓ రోమియో'. ఈ చిత్రం వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గతంలో 'కమినే', 'హైదర్', 'రంగూన్' వంటి క్లాసిక్ చిత్రాలను అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ విశాల్ భరద్వాజ్ నాలుగోసారి షాహిద్ కపూర్‌తో జతకడుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాత సాజిద్ నడియాద్వాలా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. సినిమా విడుదల తేదీ దగ్గరపడటంతో మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ముంబై అండర్ వరల్డ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే పవర్‌ఫుల్ క్రైమ్ అండ్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ముఖ్యంగా షాహిద్ కపూర్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత భయంకరమైన 'వైల్డ్' లుక్‌లో కనిపిస్తూ షాక్ ఇచ్చారు. ఒళ్లంతా టాటూలు, రక్తపు మరకలతో ఉన్న ఆయన లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో తృప్తి దిమ్రితో పాటు నానా పటేకర్, అవినాష్ తివారీ, విక్రాంత్ మస్సే, దిశా పటానీ వంటి హేమాహేమీలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనుండటం సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది




# సోషల్ మీడియా విమర్శలకు దూరం

## దురంధర్ మూవీపై సారా అర్జున్



ఇటీవల సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్' విజయం ఎంతటి హాట్ టాపిక్‌గా మారిందో.. ఇందులో ప్రధాన పాత్రలో నటించిన నటీనటుల మధ్య వయసు వ్యత్యాసం కూడా అంతే వైరల్ అయ్యింది. రణ్‌వీర్ సింగ్ , సారా అర్జున్ మధ్య 20 ఏళ్ల వయసు తేడా ఉండడంతో ఈ సినిమా టీజర్ వచ్చినప్పటినుంచే విమర్శలు మొదలయ్యాయి. తాజాగా దీనిపై సారా అర్జున్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఇలాంటి విషయాలు పట్టించుకోను అని అన్నారు. ఇవన్నీ సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలే కదా.. నేను సామాజిక మాధ్యమాల్లో పెద్దగా యాక్టివ్‌గా ఉండను. అందుకే అవి నా వరకు రాలేదు. అయినా.. ఒక విషయంపై ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి. 'మనం ప్రశాంతంగా ఉందాం.. పక్కవారిని ప్రశాంతంగా ఉండనిద్దాం' అనే సిద్ధాంతాన్ని నేను నమ్ముతాను. పాటిస్తాను. నాకు 'ధురంధర్' కథ నచ్చింది. ఆ కథకు నేను న్యాయం చేస్తానని అనిపించింది. అందుకే ఓకే చేశా. బహుశా దీనిగురించి టీజర్ వచ్చినప్పుడే మాట్లాడుకున్నారు. నేను ఆ సమయంలో అసలు ఫోన్ చూడలేదు' అని చెప్పారు. 'నేను చదువుకున్న బోర్డింగ్ స్కూల్‌లో మాకు ఫోన్ లేదు. బయటకు వచ్చిన దగ్గర నుంచి వరుస సినిమాలతో బిజీగా ఉన్నా. అందుకే సోషల్ మీడియా అలవాటు కాలేదు. ఏదైనా పోస్ట్ చేయాలనుకున్నప్పుడు చేస్తానంతే. వినోదం కోసం ఇతర మార్గాలు ఎంచుకుంటా. విరామ సమయంలో ట్రిప్‌లకు వెళుతుంటా. నేను ఒకేచోట ఎక్కువ రోజులు ఉండలేను' అని సారా అర్జున్ చెప్పారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధురంధర్' గతేడాది డిసెంబర్ 5న విడుదలై సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పటికీ థియేటర్‌లలో సందడి చేస్తోంది. ఇప్పటి వరకూ ప్రపంచవ్యాప్తంగా రూ.1,283 కోట్లు వసూలు చేసింది.

# డెకాయిట్‌లో ముగిసిన మృణాల్ యాత్ర



టాలీవుడ్‌లో కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్న అడివి శేష్ ప్రస్తుతం తన కెరీర్‌లో మరో కీలక దశలో ఉన్నాడు. వరుసగా విభిన్న కథలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తున్న శేష్, ఇప్పుడు భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న తన తాజా చిత్రం 'డెకాయిట్' తో మరోసారి బజ్ క్రియేట్ చేస్తున్నాడు. ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న మృణాల్ ఠాకూర్ తనకు సంబంధించిన షూటింగ్‌ను పూర్తిగా ముగించుకుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటిస్తూ, సెట్స్‌లో తీసిన కొన్ని ప్రత్యేక ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. టీమ్ మొత్తం కలిసి ఉన్న ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్ ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఇద్దరూ నటనలో మంచి అనుభవం ఉన్నవాళ్లే కావడంతో, ఈ సినిమాలో భావోద్వేగ సన్నివేశాలు బలంగా ఉండబోతున్నాయనే టాక్ వినిపిస్తోంది. ఇటీవలే ఈ హై వోల్టేజ్ డ్రామాకు సంబంధించిన కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసినట్లు సమాచారం. మృణాల్ షూటింగ్ ముగియడంతో, ఇకపై సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు మరింత వేగంగా సాగనున్నాయి.'సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైన మృణాల్ ఠాకూర్, ఈ చిత్రంలో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఆమె పాత్ర కథలో కీలక మలుపులు తిప్పేలా ఉంటుందని చిత్ర వర్గాలు సూచిస్తున్నాయి. ఇదిలా ఉంటే, 'డెకాయిట్' రిలీజ్ డేట్‌పై కూడా మేకర్స్ స్పష్టత ఇచ్చారు. ఈ సినిమాను ఈ ఏడాది మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించారు. ఉగాది పండుగ సందర్భంగా థియేటర్లలోకి రానున్న ఈ చిత్రం, తెలుగు మరియు హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది. పండుగ సీజన్ కావడంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ సాధిస్తుందనే అంచనాలు ఉన్నాయి. అడివి శేష్ ఎప్పటిలాగే ఈసారి కూడా కొత్త తరహా కథను ఎంచుకున్నాడు. 'డెకాయిట్' ఒక రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. శేష్ లుక్, ప్రెజెంటేషన్ అన్నీ కొత్తగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకంగా నిలుస్తోంది.ఈ చిత్రానికి షానీల్ డియో దర్శకత్వం వహిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. అనురాగ్ కశ్యప్, కమలక్ష్మి భాస్కర్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటించడం సినిమాకు అదనపు బలాన్ని ఇస్తోంది.

# నవీన్ చంద్ర హనీ మూవీ




నవీన్ చంద్ర కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'హనీ'. ఈ సినిమాకు కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. క్షుం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. టీజర్ చూస్తుంటే.. ఈ చిత్రం నిజ జీవిత సంఘటనల ఆధారంగా, సమాజంలోని మూఢనమ్మకాలు మరియు అంధ విశ్వాసాల నేపథ్యంలో రూపొందింది. సాధారణ హారర్ సినిమాలకు భిన్నంగా, కేవలం భయపెట్టడమే కాకుండా ఒక మార్మిక ప్రపంచాన్ని ఈ టీజర్‌లో ఆవిష్కరించారు. చీకటి, నిశ్శబ్దం, మర్మమైన శక్తుల కలయికతో దర్శకుడు కరుణ కుమార్ వెన్నులో వణుకు పుట్టించే విజువల్స్‌ను వెండితెరపైకి తీసుకొస్తున్నారు. ప్రధాన పాత్రలో నవీన్ చంద్ర నటన, దివ్య పి÷-లళై, దివి, రాజా రవీంద్రల గూఢమైన పాత్రలు సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తున్నాయి. అజయ్ అరసాడ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రధాన బలమని చెప్పవచ్చు. నాగేష్ బానెల్ సినిమాటోగ్రఫీ, మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటింగ్ ఈ చిత్రానికి సాంకేతిక హంగులను జోడించాయి. సైకలాజికల్ డెప్త్ మరియు సోషల్ రిలెవెన్స్ ఉన్న ఈ 'హనీ' చిత్రం ఫిబ్రవరి 6న థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**